RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్

18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :318 ఆదివారం , మార్చి 15, 2026, పేజీలు -20 వెల :5/-


## ఆయిల్ పామ్‌కు ఉజ్వల భవిష్యత్

### 22న సిఎం చేతుల మీదుగా ప్రారంభిస్తున్నాం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ అందిస్తున్నామని తెలిపారు. తాను మంత్రిగా వచ్చిన సమయానికి ఆయిల్ పామ్ టన్ను రూ.12వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.20 వేలకు పైగా పెంచామని చెప్పారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని సూచించారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదన్నారు. - మిగతా2లో


## సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఇఫ్తార్ విందుకు ఆహ్వానించారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో మార్చి 15వ తేదీన ఈ విందును ఏర్పాటు చేస్తున్నట్లు - మిగతా2లో

## భారత్‌కు మరో రెండు ఎల్పీజి నౌకలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** భారత్ మరో విజయం సాధించింది. గల్ఫ్ నుంచి రెండు ఇంధన నౌకలను అత్యంత సురక్షితంగా దేశానికి చేరుకునేలా చేసింది. హర్మూజ్ జలసంధికి ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా.. ఈ మార్గంలో భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు - మిగతా2లో



## మొజ్తబా ఆచూకీ చెబితే 10 మిలియన్ డాలర్లు

### రివార్డ్ ఫర్ జస్టిస్ ప్రకటించిన అమెరికా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎవరు పగ్గాలు చేపట్టినా తమ తదుపరి టార్గెట్ అయనే అవుతారని ఇంతకు ముందే ప్రకటించిన అమెరికా ఆ దిశగా మరో ముందడుగు వేసింది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆచూకీ కానీ, ఆయనకు సంబంధించిన కీలక సమాచారం కానీ అందించిన వారికి - మిగతా2లో



## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

### అరగంట ముందుగానే కేంద్రాలకు అనుమతి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరగనున్నాయి. అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. - మిగతా2లో

## హరీష్ రావును కలిసిన శారదాపీఠం ఉత్తరాధికారి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసానికి వచ్చిన స్వామిజీ.. ఆయనకు ఆశీస్సులు అందజేశారు. అనంతరం కోకాపేట నియోపోలిస్‌లోని శ్రీ రాజశ్యామల దేవస్థానంలో ఈ నెల 19 న జరగనున్న ప్రభవ నామ సంవత్సర - మిగతా2లో



## బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా - మిగతా2లో






## దేశం పై యుద్ధ ప్రభావం పడకుండా చర్యలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశం పై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని - మిగతా2లో

## శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతలు పూజలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శనివారం తెల్లవారు జామున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్‌శుక్లా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఈవో ఎం.శ్రీనివాసరావు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. - మిగతా2లో

## గ్యాస్ దండిగా ఉన్న కృత్రిమ కొరత

### మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు రామ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశంలో గ్యాస్ కొరత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. కొంత మంది కావాలనే కొరతను సృష్టిస్తున్నారని - మిగతా2లో

## నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని తెలంగాణ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. - మిగతా2లో



## సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ముఖ్యమంత్రిని కలిసి ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ స్పందిస్తూ, "గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఈ పవిత్ర రంజాన్ మాసంలో మార్చి 15న జరిగే ఇఫ్తార్ విందుకు ఆహ్వానించాను. ఈ పవిత్ర సమయం అందరిలో శాంతి,కృతజ్ఞత,ఐక్యతను తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని విరమించే ప్రక్రియనే ఇఫ్తార్ అంటారు. ఈ మాసంలో నాయకులు, ప్రముఖులు మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే మంత్రి అజారుద్దీన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## మొజ్తబా ఆచూకీ చెబితే..10 మిలియన్ డాలర్లు

-మొదటిపేజీ తరువాయి

కానీ, ఆయనకు సంబంధించిన కీలక సమాచారం కానీ అందించిన వారికి భారీ రివార్డు ప్రకటించింది. ఆచూకీ ఇచ్చిన వారికి 10 మిలియన్ డాలర్లు అంటే రూ.92 కోట్లు నజరానా ఇస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. 'రివార్డ్ ఫర్ జస్టిస్' కార్యక్రమం క్రింద ఈ బౌంటీ ఇస్తామని తెలిపింది. అమెరికా విదేశాంగ నిర్వహించే ఒక ముఖ్యమైన ఉగ్రవాద నిరోధక కార్యక్రమమే 'రివార్డ్ ఫర్ జస్టిస్'. ఈ ప్రోగ్రాం కింద అంతర్జాతీయ నేరస్తులు, నెట్‌వర్క్‌ల సమాచారం అందించి, వారిని పట్టుకోవడంలో సహాయపడిన వారికి మిలియన్ డాలర్ల రివార్డు ఇస్తుంటారు. అమెరికన్ల రక్షణ, జాతీయ భద్రత బలోపేతం చేయడమే ఆర్ఎఫ్‌జే లక్ష్యం. కాగా, అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించిన వ్యక్తుల జాబితా మొజ్తాబాతో పాటు ఆయన కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అలీ అస్గర్ హెజాజీ, సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ అలీ లారీజానీ, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. ఆచూకీ తెలిపిన వారికి రివార్డుతో పాటు వారిని వేరే ప్రాంతానికి తరలించే సదుపాయం కూడా కల్పిస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది.

## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

2676 కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తామని అధికారులు చెప్పారు. పలు కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్‌ది బెస్టు చెబుతూ ప్లెక్సీలు వెలిశాయి. ఇందులో 5,17,727 మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులు ఒడగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యా సంస్థలున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామన్నారు.

## హరీష్ రావును కలిసిన శారదాపీఠం ఉత్తరాధికారి

-మొదటిపేజీ తరువాయి

మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసానికి వచ్చిన స్వామిజీ.. ఆయనకు ఆశీస్సులు అందజేశారు. అనంతరం కోకాపేట నియోపోలిస్‌లోని శ్రీ రాజశ్యామల దేవస్థానంలో ఈ నెల 19 న జరగనున్న ప్రభవ నామ సంవత్సర ఉగాది ఆస్థానం, అలాగే 27న జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు హాజరు కావాల్సిందిగా హరీశ్ రావును స్వామిజీ సాదరంగా ఆహ్వానించారు. శ్రీ రాజశ్యామల అమ్మవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా హరీశ్ రావు మనస్ఫూర్తిగా ప్రార్థించారు.

## శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతులు పూజలు

-మొదటిపేజీ తరువాయి

గవర్నర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గవర్నర్ దంపతులకు దేవస్థానం అర్చకులు, పండితులు వేదాశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈవో వారికి స్వామి అమ్మ వార్ల చిత్రపటాలను అందజేశారు. శ్రీశైల క్షేత్ర విశేషాల గ్రంథాన్ని గవర్నర్‌కు ఈవో బహూకరించారు. గవర్నర్‌గా నియమితులు అయ్యాక శుక్లా శుక్రవారం శ్రీశైలం చేరుకున్నారు. వేకువ జామునే ఆయన ఆలయం చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించు కున్నారు. ఇదిలావుంటే శ్రీశైలంలో భారీగా రద్దీ పెరగింది. వరు సెలవులకు తోడు కన్నడ భక్తుల రాకతో శ్రీశైలం కిటకిటలాడుతోంది.

## గ్యాస్ దండిగా ఉన్న కృత్రిమ కొరత

-మొదటిపేజీ తరువాయి

'యుద్ధం వల్ల అనేక దేశాల్లో గ్యాస్ ధరలు పెరిగాయి. మన దేశంలో మాత్రం పెరగలేదు. మోదీ ప్రభుత్వం ఈ ధరలను నియంత్రణలో పెట్టింది. గతంలో గ్యాస్ ధర రూ.1,200 ఉంటే.. మోదీ ప్రభుత్వం రూ.900లకు తగ్గించింది. మూసీ పునరుజ్జీవానికి రూ.7వేల కోట్లు అంటున్నారు. మూసీ ప్రాజెక్టుకు భాజపా వ్యతిరేకం కాదు. అయితే, 50 మీటర్ల బఫర్ జోన్ అనేది అవసరం లేదు. గాంధీ విగ్రహం ఏర్పాటుకు 100 ఎకరాలు కావాలా? గుజరాత్‌లో ఎవరికీ నష్టం లేకుండా సబర్మతి ప్రాజెక్టు పూర్తి చేశాం' అని రామచందర్‌రావు అన్నారు.

# ఆయిల్ పామ్‌కు ఉజ్వల భవిష్యత్

-మొదటిపేజీ తరువాయి

అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని చెప్పారు. నర్మెట్టలో త్వరలో రైతు మేళా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ సాగుచేయాలన్నారు. రైతులు క్రాప్ డైవర్షన్ వైపు మారాలని లేకపోతే రైతులకు నష్టం జరుగుతుందన్నారు . సిద్దిపేట జిల్లా నర్మేటట్టలో మార్చి 22న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రి పొన్నంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి తుమ్మల.. 'తెలంగాణకు సిద్దిపేట కేంద్రంగా ఉంటుంది అందుకే ఇక్కడ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మొదలు పెట్టాం. ఇక్కడ రూ. 40 కోట్లతో రిఫైరీ ఆయిల్ యూనిట్ కూడా ప్రారంభిస్తాం. రైతులు పండించిన వేస్టేజ్ గెలలతో విద్యుత్ తయారు చేస్తాం. కేంద్రం వరి ధాన్యం కొనబోమని చెబుతోంది. రబీలో కూడా అత్యధికంగా మనమే వరి పండిస్తున్నాం. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉండటంతో ఎక్కువ సాగు చేస్తున్నారు. నా వరి పొలంలో కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్నా. ఇక్కడ ఉన్న బాలకృష్ణ దళిత రైతు ధైర్యంతో ఆయిల్ పామ్ సాగు చేసి లాభాలు పొందుతున్నారు. ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేయాలి... సాగు కావాల్సిన అన్ని సబ్సిడీ ప్రభుత్వం మీకు ఇస్తుంది. నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రూ. 12 వేలకు టన్ను ఉంటే... కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే ఇప్పుడు రూ.21 వేలకు టన్ను చేశాం. రైతులను కష్టాల నుంచి తప్పించాలన్న.. గ్రామాలు పచ్చగా ఉండాలన్నా హార్టికల్చర్ క్రాప్స్ వేయాలి. నేను నా సొంత పొలంలో వక్క సాగు చేస్తున్న... ఆయిల్ పామ్ సాగులో ఇంటర్ క్రాప్ పంటలకు కూడా సబ్సిడీ ఇస్తాం. 30 జిల్లాలో పామ్ ఆయిల్ ఎలాంటేషన్ జరుగుతుంది . రైతులకు ఎలాంటి ఇబ్బంది లేని పంట పామ్ ఆయిల్ . తెలంగాణలోని అన్ని జిల్లాల రైతులను ఇక్కడికి పిలుస్తాం. వారికి కావాల్సిన స్టాల్స్ అన్ని పెడతాం' అని అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ... మధ్య గుజరాత్ వెళ్లినప్పుడు అక్కడ పాల సేకరణ గ్రామీణ స్థాయి నుండి జరుగుతుంది..అక్కడ అమూల్ పాలు దేశ వ్యాప్తంగా వ్యాపించాయి. ఇక్కడ ఆయిల్ పామ్ ఆయిల్ తుమ్మల నాగేశ్వరరావు స్టార్ట్ చేశారు.. ప్రతి జిల్లాలకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించాలని బావిస్తున్నాం. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ గతంలో ప్రతిపాదనలు జరిగినప్పటికీ 300 కోట్లు కేటాయించి తుమ్మల నాగేశ్వరరావు పనులు పూర్తి చేయించారు. ఈ ప్రాంత రైతాంగానికి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రాంత రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి..మా ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంట పండదు అనే అపోహ నుండి తుమ్మల బయటకు తీసుకొచ్చారు. ఇక్కడి రైతులు ఆయిల్ ఫామ్ పై ఆసక్తి చూపుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలనీ ఈ ప్రాంత రైతులను కోరుతున్నా అని పొన్నం అన్నారు.

# భారత్‌కు మరో రెండు ఎల్పీజి నౌకలు

-మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు శనివారం ఉదయం సురక్షితంగా హర్మూజ్ జలసంధిని దాటాయని భారత ప్రభుత్వం వెల్లడించింది. 'శివాలిక్', 'నందాదేవి' పేరు గల నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టుల వైపు వస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్‌కుమార్ సిన్హా వెల్లడించారు. ఈ నౌకల్లో సుమారు 92 వేల టన్నుల ఎల్పీజీ ఉందని, మార్చి 16 లేదా 17వ తేదీన ఇవి భారత్‌కు చేరుకునే అవకాశం ఉందన్నారు. గల్ఫ్‌లో ఉన్న భారతీయ నౌకలు క్షేమంగానే ఉన్నాయని, వాటిలో ఉన్న భారత సిబ్బందికి ఎలాంటి సమస్యలు లేవని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. హర్మూజ్ జలసంధిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపింది. భారత నావికుల కుటుంబసభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని వెల్లడించింది. దేశంలో ఎల్పీజీ సరఫరాపై ఆందోళన వ్యక్తమవుతోన్న సమయంలో తాజా పరిణామం ఊరట కలిగించే అంశం. గృహవినియోగ సిలిండర్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అవసరం లేకున్నా చాలామంది బుకింగ్ చేస్తున్నారని తెలిపింది. బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలని రాష్ట్రాలను కోరామని, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొంది. దేశంలో గ్యాస్, ఎల్పీజీ లభ్యత పై ఆందోళనలు నెలకొన్నవేళ.. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పెట్రోలియం శాఖ అధికారులు మీడియా సమావేశంలో వెల్లడించారు. వాణిజ్య సిలిండర్లను ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో ప్రస్తుతానికి ఇబ్బందులు లేవు. అక్రమంగా నిల్వ చేసిన వారి పై చర్యలు తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్, బిహార్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో వాణిజ్య సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసే వారిపై దాడులు చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో గృహాలు, ఆసుపత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నాం. సిలిండర్ బుక్ అవడం లేదని చాలామంది ఫిర్యాదు చేస్తున్నారు. బుకింగ్‌కు గ్రామాల్లో 45 రోజులు, పట్టణాల్లో 25 రోజుల కనీస గడువు ఉందని పెట్రోలియం శాఖ అధికారులు పేర్కొన్నారు.

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేలమంది పాల్గొనేలా చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని పేర్కొన్నారు. మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు ఈ పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ వివరించారు. పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ నిధులను పవన్ కల్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించు కోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని.. కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహించారు. ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 'సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం' అని చెప్పుకొచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని ఆరోపించారు. హిందువుల గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మళ్లీ ఎలా గెలుస్తారో చూస్తామని హెచ్చరించారు. తుంగతుర్తిలో ఆయన పతనం ప్రారంభ మైందని ధ్వజమెత్తారు. హిందు దేవుళ్లను మోసం చేసి మరో దేవుడు దగ్గరకు ఆయన ఎలా వెళ్తారని ప్రశ్నించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మీద మత విద్వేషాలను రెచ్చగొట్టినందుకు కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# దేశం పై యుద్ధ ప్రభావం పడకుండా చర్యలు

-మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారం నాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శించారు. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిందని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పుపట్టారు. మోదీని దూషించడం, అబద్దాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమవుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుంద న్నారు. ఇటీవల దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశం పైనే దాడికి దిగిందన్నారు. నిరాశతో దుస్తులు చింపుకోవడం తప్ప.. వాళ్లకి మరేమీ మిగల్లేదని ఎద్దేవా చేశారు.

# నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు రూ.5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని.. దీంతో వేతనాలు పెంచాలని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవిని కోరినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 1,000క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని. తక్కువ వేతనాల కారణంగా సిబ్బంది కొరత ఉందని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీతక్క శనివారం కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహిళలు, బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు కార్యక్రమాన్ని చేపట్టింది. నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ములుగు జిల్లాను ఎంపిక చేయడంపై మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.నిర్భయ నిధి కింద ములుగు జిల్లాకు రూ.10 కోట్లు విడుదల చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. త్వరలో రాష్ట్రంలో 15,000 అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 2,000 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, అంగన్వాడీ మౌలిక వసతుల కోసం బ్జడెట్‌లో రూ.100 కోట్లు కేటాయించామని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పాలతో పాటు త్వరలో బ్రేక్‌ఫాస్ట్ కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షల వరకు బెనిఫిట్లు అందిస్తున్నామని.. కేంద్రం నుంచి అంగన్వాడీ వేతనాల్లో పెంపు అవసరమని మంత్రి సీతక్క వెల్లడించారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





నర్సంపేట, మార్చి 14, తెలంగాణ పత్రిక

జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా నర్సంపేటలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకొని, పరీక్షా కేంద్రంలో కల్పించిన కనీస మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు నియమించిన సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పరీక్షా కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను లోపలికి అనుమతించవద్దని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది, వైద్య శిబిర సిబ్బందితో సహా ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా కలెక్టర్ వెంట చీఫ్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన మెదక్ ఆర్డిఓ రమాదేవి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)14 మార్చి

పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు శనివారం ఆర్డీఓ , రమాదేవి ఎస్ఎసి మహేందర్ పరీక్షా కేంద్రాలను జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ న్యూ హై స్కూల్, సెయింట్ డాన్ బాస్కో స్కూల్ లను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగాజరుగుతున్నాయన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ఇతర అవసరమైన సదుపాయాలు తదితర అంశాల పై అధికారులు అడిగి తెలుసుకోవడం జరిగిందని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అలాగే పరీక్షల నిర్వహణలో నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని




సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా తాసిల్దార్ లక్ష్మణ్ బాబు , హెల్త్ క్యాంప్ సిబ్బంది, పోలీస్ సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గృహ అవసరాలకు సైతం ఉపయోగపడే మొక్కలు పెంచాలి






- మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సరీల్లో పరిశీలన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 14, తెలంగాణ పత్రిక

గృహ అవసరాలకు సైతం ఉపయోగపడే మొక్కలను నర్సరీల్లో పెంచాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని సాయి నగర్, జే పీ నగర్‌లో సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలను కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా నర్సరీల్లో ఎన్ని రకాలు, ఎన్ని మొక్కలు పెంచుతున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీ మొత్తం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలోని నర్సరీలో రోడ్ల వెంట, అలాగే ఇతర చోట్ల నాటే మొక్కలతో పాటుగా గృహ వినియోగానికి ఉపయోగపడే మొక్కలు సైతం పెంచాలని సూచించారు. మునగ, పండ్ల, ఇతర రకాల మొక్కలను నర్సరీల్లో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో మొక్కలకు నీటిని పడుతూ సంరక్షించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళిక ప్రకారం మొక్కలను సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. పరిశీలనలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ఆర్డిఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సబ్ స్టేషన్ ముందు ఉన్నా ఖాళీ స్థలం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీకి చెందినదే

- కొత్తగూడలో గురువారం రోజున సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో, పార్టీకి చెందిన భూమిలో అమరవీరుల స్థూప నిర్మాణాలు, గ్రంథాలయం నిర్మాణం కోసం వెలసిన బ్యానర్లు
- పూర్వం నుండే ఈ భూమి పార్టీకి చెందినదేనని కొత్తగూడ మండల ప్రజలందరికీ తెలిసిన విషయమే
- సి.పి.ఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ నాయకుడు కామ్రేడ్ గోపన్న



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 14 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో ఒక్కసారిగా రాజకీయ అలజడి గా కొందరు చిత్రీకరించారు. ఇందులో ఏ మాత్రం రాజకీయ దురుద్దేశం లేదని, సబ్‌స్టేషన్ ముందు నుండి బ్యాంక్ వరకు ఉన్న ఖాళీ స్థలంలో రాత్రికి రాత్రే సిపిఐ (ఏంఎల్) న్యూ డెమోక్రసీ పేరుతో భారీ బ్యానర్లు తోరణాలు వెలిశాయని పేర్కొన్నారు. అది ఎంత మాత్రం వాస్తవం కాదని, గురువారం రోజున సాయంత్రం 6 గంటల సమయంలో మా పార్టీ నిర్ణయం మేరకు మా పార్టీ కి చెందిన ప్రజలు, కార్యకర్తల తో సబ్‌స్టేషన్ ముందు నుండి బ్యాంక్ వరకు ఉన్న ఖాళీ స్థలంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పాకాల – కొత్తగూడ మండల కమిటీ పేరుతో బ్యానర్లు కట్టామని అన్నారు. కేవలం బ్యానర్లు మాత్రమే కాకుండా! ఆ ప్రాంతంలో అమరవీరులైన కామ్రేడ్ గణేష్, కామ్రేడ్ యుగంధర్ స్తూపాల నిర్మాణం చేపట్టబోతున్నట్లు, అలాగే కామ్రేడ్ జానకి రామ్ రెడ్డి (మంగన్న) పేరుతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ఆ బ్యానర్లలో పేర్కొనడం జరిగిందని, అమరవీరుల స్మరణార్థం గ్రంథాలయం, స్తూపాలు నిర్మించడం మంచిదే అని ప్రజలు కోరుకుంటున్నారని, అయినా? దీన్ని జీర్ణించుకోలేక కొందరు సబ్‌స్టేషన్ ముందున్న విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడానికే ఈ మార్గాన్ని ఎంచుకున్నారా? అనే చర్చ మండల కేంద్రంలో జోరుగా సాగుతుందనేది తప్పుడు ప్రచారం మాత్రమేనని.సీపీఐ (ఎం ఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ నాయకత్వం లో కొత్తగూడ మండల కేంద్రంలోని కా,, గొగ్గేల లక్ష్మయ్య నగర్ లో ప్రజలు ఇండ్లు నిర్మించుకొని స్థిర పడ్డారు. అందులో భాగంగానే పార్టీ కరెంట్ సబ్ స్టేషన్ కి స్థలం కేటాయించడం జరిగిందని. ఈ సబ్ స్టేషన్ ముందు ఉన్న ఖాళీ స్థలం పార్టీ భూమి అని ప్రజలకు తెలిసిందేనని. దీన్ని మసిభూసి మారేడుకాయ చేయడానికే కొన్ని శక్తులు పన్నిన కుట్రలో భాగంగానే గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ నాయకుడు కామ్రేడ్ గోపన్న విజ్ఞప్తి చేశారు.

## పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం

-చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



నర్సంపేట మార్చి 14 తెలంగాణ పత్రిక

20వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, వైస్ ఛైర్మన్ గంధం నరేందర్, స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీరామోజు రోజా రాణి శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో 20వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను. పారిశుధ్యం, వీధి దీపాలు, మెరుగైన రోడ్లకై, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి పట్టణ రూపు రేఖలను మారుస్తామన్నారు. వార్డు కౌన్సిలర్స్ మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని& ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ ఎలుకంటి విజయ్,17వ కౌన్సిలర్ అయూబ్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరి కృష్ణ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 14, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని కుసుమరామయ్య ఉన్నత పాఠశాల, నెహ్రూ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో కల్పించిన సౌకర్యాలను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.

## జిల్లాలో సిలిండర్ల కొరత లేదు.

- ఒకరి పై ఉన్న సిలిండర్ మరొకరు వాడితే చర్యలు తప్పవు.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




ఏటూరునాగారం, మార్చి 14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ములుగు జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కొరత లేదని, వినియోగదారులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకరి పేరు మీద దిగుమతి అయిన సిలిండర్ ను ఇతరులు వాడకం చేసే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇండ్లలో వాడకం చేసుకునే సిలిండర్ల కు ఎలాంటి కొరత లేదని కేవలం ఇండస్ట్రియల్, హోటల్లో వాడుకునే కమర్షియల్ సిలిండర్ల కు కొంత కొరత ఉందని తెలిపారు. వినియోగదారులు గతంలో 15 రోజులకోసారి గ్యాస్ బుక్ చేసుకునేవారని, ప్రస్తుత పరిస్థితిలో 45 రోజులకు ఒకసారి సిలిండర్ బుక్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు.

- జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి.

ఏటూరునాగారం, ఐటిడిఎ మార్చి 14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

మార్చి 14 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయిన నేపథ్యంలో ములుగు జిల్లాలో 20 పరీక్షా కేంద్రాలలో 3290 మంది విద్యార్థులకు గాను 3286 మంది విద్యార్థులు హాజరు అయ్యారని, 04గురు విద్యార్థులు అనుపస్థితి కాగా పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి గారు తెలిపారు. జిల్లాలో 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు మరియు డీఈఓ గారు 15 పరీక్షా కేంద్రాలను సందర్శించారని ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని వారు తెలిపారు. విద్యార్థులు ఒక పరీక్షకు మరొక పరీక్షకు మధ్య ఉన్నటువంటి రోజులలో పాఠశాలకు విధిగా హాజరై తదుపరి పరీక్షకు సిద్ధం కావాలని, ఉపాధ్యాయుల సలహాలు పర్యవేక్షణలో ఉత్తమ మార్కుల సాధనకు కృషి చేయాలని వారు అన్నారు.

## డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య చేతుల మీదుగా ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



జగిత్యాల ప్రతినిధి మార్చి 14 (తెలంగాణ పత్రిక ):

జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో నిర్వహించనున్న శ్రీరామనవమి వేడుకల సందర్భంగా జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆహ్వాన పత్రికను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గాజంగి నందయ్య (డిసిసి అధ్యక్షులు) పాల్గొని ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వదినం ఆధ్యాత్మికతకు, సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆలయంలో జరిగే కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు ఆహ్వానించారు.

## జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన పదో తరగతి పరీక్షల నిర్వహణ

- అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 14 మార్చి

నర్సాపూర్ లో నిర్వహిస్తున్న పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ సక్రమంగా జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రంలో ఉన్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా హాళ్లను సందర్శించి, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్, పరిశుభ్రత, భద్రత వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రశాంతంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ పదో తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షలు పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఒత్తిడికిలోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ తనిఖీలో తాసిల్దార్ శ్రీనివాస్ పరీక్షా కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్ లో పదవ తరగతి పరీక్ష కేంద్రంను తనిఖీ చేసిన తహసిల్దార్.



పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చి 14

పోతంగల్ మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రంను తహసీల్దార్ రంజిత్ తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలు ఆరు, ప్రైవేటు పాఠశాలల ఒకటి మొత్తం ఏడు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయడం జరుగుతుందని ఎంఈఓ లోల శంకర్ తెలిపారు. ఈ కేంద్రంలో ఏడు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు 181 ఉండగా ఒక్కరు కూడా గైరాజర్ కాకుండా మొత్తం హాజరై పరీక్షలు రాయడం జరిగిందన్నారు. ఈ సెంటర్ నందు మొత్తం 9 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ సెంటర్ ను తనిఖీ చేసిన వారిలో పాల్గొన్నవారు తాహసిల్దార్ రంజిత్ మండల విద్యాభివృద్ధి అధికారిలలో శంకర్ ఆర్ఐ సయ్యద్ హుస్సేన్ జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# నిర్భయ నిధి కింద 'ములుగు' జిల్లా ఎంపిక

- కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సీతక్క.

ఏటూరునాగారం, ఐటిడిఏ (ములుగు) మార్చి14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం "మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు" కార్యక్రమాన్ని చేపట్టింది. దీంట్లో భాగంగా తెలంగాణలోని ములుగు జిల్లాను ఎంపిక చేశారు. ములుగు జిల్లాను ఎంపిక చేయడం పట్ల తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవిని శనివారం నాడు ఢిల్లీలో కలిసి ధన్యవాదాలు తెలియజేసారు .

ముఖ్యాంశాలు..

ఈ పథకం ద్వారా ములుగు జిల్లాలో మహిళలు, బాలికల భద్రత, గౌరవం, రాకపోకల సౌకర్యాన్ని మెరుగు పరిచేందుకు జెండర్-రెస్పాన్సివ్ మౌలిక సదుపాయాలు, మెరుగైన నిఘా వ్యవస్థలు, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నారు. ములుగులో ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేసేందుకు అవసరమైన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీలో.. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ పూర్తి సహకారాన్ని అందిస్తుందని కేంద్ర మంత్రికి సీతక్క చెప్పారు. మహిళా సాధికారత, భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న చొరవను అభినందిస్తూ.. తెలంగాణలో ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని అమలు చేస్తున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు. తెలంగాణలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల రక్షణను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

క్రెచ్ వర్కర్లు, హెల్పర్ల వేతనాలు పెంచాలి: మంత్రి సీతక్క విజ్ఞప్తి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పాలనా' మిషన్ శక్తి పథకం కింద పనిచేస్తున్న క్రెచ్ వర్కర్లు, హెల్పర్ల గౌరవ వేతనాలను పెంచాలని మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం క్రెచ్ వర్కర్లకు నెలకు రూ. 5,500, హెల్పర్లకు రూ. 3,000 మాత్రమే గౌరవ వేతనంగా ఇస్తున్నారని.. ఇది వారు చేసే పనికి, బాధ్యతకు ఏమాత్రం సరిపోదని మంత్రి సీతక్క కేంద్రమంత్రికి వివరించారు. ఒక క్రెచ్‌లో దాదాపు 25 మంది పిల్లల సంరక్షణను చూడటం ఎంతో బాధ్యతతో కూడుకున్న పని అని.. ప్రస్తుత జీవన ప్రమాణాల దృష్ట్యా ఈ వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని మంత్రి సీతక్క వివరించారు. తక్కువ వేతనాల వల్ల నిపుణులైన సిబ్బందిని ఈ పథకంలో కొనసాగించడం కష్టమవుతోందని.. ఇది పరోక్షంగా శిశు సంరక్షణపై ప్రభావం చూపుతుందన్నారు. పని చేసే తల్లులకు అండగా నిలిచే ఈ పథకం విజయవంతం కావాలంటే.. సిబ్బందికి ఇచ్చే వేతనాలను ప్రస్తుత వేతన ప్రమాణాలకు అనుగుణంగా పెంచాలని మంత్రి సీతక్క కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. మహిళా సాధికారత, శిశు సంక్షేమం కోసం పనిచేస్తున్న సిబ్బంది ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని, కేంద్రం ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరారు.

# గ్రీన్ స్టార్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం





- ఆరోగ్యశ్రీలో న్యూరాలజీ,యురాలజీ వ్యాధులకు సేవలు
- గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యశ్రీ రావటం వరప్రదాయం
- న్యూరో ఫిజీషియన్ డాక్టర్.అమృత్ రెడ్డి, న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీ చరణ్, యూరాలజీ డాక్టర్ రఫీ అజ్మల్

నర్సంపేట మార్చి 14 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని గ్రీన్ స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీ సేవలు ప్రారంభమయ్యాయి. శనివారం న్యూరాలజీ యూరాలజీ విభాగాలకు సంబంధించిన ఆరోగ్యశ్రీ సేవలను న్యూరాలజీ విభాగం డాక్టర్ అమృత్ రెడ్డి, డాక్టర్ శ్రీ చరణ్, యూరాలజీ విభాగం డాక్టర్ రఫీ అజ్మల్ గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూరో విభాగంలో రక్తం గడ్డకట్టడం, పక్షవాతం లాంటి జబ్బులకు,యురాలజీ విభాగంలో కిడ్నీలో రాళ్లు ఇన్ఫెక్షన్, మూత్ర సంబంధిత వ్యాధులు ఆరోగ్యశ్రీ లో వైద్య సేవలు వర్తిస్తాయని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో ఆరోగ్యశ్రీలో ఈ విభాగాలు రావడం ఈ ప్రాంత పేద మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో జనరల్ సర్జన్ డాక్టర్ బాలరాజు, చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ రాహుల్ పడాల, రేడియాలజిస్ట్ డాక్టర్ హఫీజ్,ఆరోగ్య మిత్ర కుమార్,9 వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుష్యంత్ రెడ్డి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్,ఆసుపత్రి డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఖరీదైన వైద్యం ఆరోగ్యశ్రీలో రావడం అదృష్టం..

మానవ శరీరంలో అతి ముఖ్యమైన న్యూరాలజీ మెదడుకు సంబంధించిన, యూరాలజీ కిడ్నీలకు సంబంధించిన వ్యాధులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతమైన నర్సంపేటకు రావడం ఎంతో అదృష్టమని పలువు ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రాల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందుతున్న క్రమంలో నర్సంపేటలో అందడం వలన సకాలంలో వైద్యం అందుతుందని రోగులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరతలేదు..

- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీగా వ్యవహరిస్తాం..
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం, ఐటిడిఏ (ములుగు) మార్చి 14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

జిల్లాలో గ్యాస్ సరఫరా పై సమీక్షించేందుకు డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు.. జిల్లా కలెక్టర్ చైర్మన్, డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12 మంది సభ్యులతో కమిటీ.. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లాలో గ్యాస్ సరఫరాపై పోలీసు సివిల్ సప్లై, రవాణా, విద్య ఆరోగ్య శాఖ తోపాటు ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థితులను అధికారులతో అడిగి తెలుసుకొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లకు సంబంధించి జిల్లాలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు గురుకులాలు పాఠశాలల్లో గ్యాస్ సరఫరా లో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి హాస్టలు పాఠశాల గురుకులాలను సందర్శించి పరిస్థితిని తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్లో అవసరమయ్యే గ్యాస్‌కు సంబంధించి వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలన్నారు. ఆస్పత్రుల్లో గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వైద్య శాఖ అధికారులు ప్రత్యేకంగా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా గ్యాస్ సిలిండర్ల ను కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. పోలీసులు రవాణా శాఖ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్లో విక్రయించకుండా పోలీస్ అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర పౌరసరఫరాలు సాగునీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12 మంది అధికారులతో కలిసి డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, డీఈవో, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, బీసీ డెవలప్మెంట్



ఆఫీసర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్టీ డెవలప్మెంట్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఆఫీసర్ డిస్టిక్, డిఎం అండ్ హెచ్ ఓ, సేల్స్ మేనేజర్ హెచ్పీసీఎల్ బిపిసిఎల్ ఎల్పిజి డీలర్స్ సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ కమిటీ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పర్యవేక్షణ జరుపుతుందన్నారు. జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను కమర్షియల్ గా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. 13వ తేదీన జిల్లాలో కమర్షియల్ గా వాడుతున్న 11 డొమెస్టిక్ సిలిండర్ లను అధికారులు సీజ్ చేశారని తెలిపారు. అదేవిధంగా 8 కేసులు నమోదు చేశారని చెప్పారు. గ్యాస్ సరఫరా పై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. యధావిధిగా విధిగా ఎప్పటిలాగానే గ్యాస్ సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 లో సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి,డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ షా ఫైజల్ హుస్సేనీ, జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు, వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, డిస్ట్రిబ్యూటర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో సరికొత్త అధ్యాయం: 'పెద్దపన్న పాప్లిన్' తయారీతో పెరగనున్న కార్మికుల ఆదాయం

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 14, తెలంగాణ పత్రిక**

సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమ సంప్రదాయ ఉత్పత్తులకే పరిమితం కాకుండా, నూతన పోకడలను అందిపుచ్చుకుంటోంది. తాజాగా కాటన్ రంగంలో 'పెద్దపన్న పాప్లిన్' వస్త్రాల తయారీని ప్రారంభించి, ఇక్కడి ఉత్పత్తిదారులు (ఆసాములు) తమ నైపుణ్యాన్ని చాటుకుంటున్నారు. ప్రభుత్వ ఆర్డర్లతో పాటు ప్రైవేటు మార్కెట్‌లోనూ ఈ పాప్లిన్ వస్త్రానికి ప్రపంచవ్యాప్తంగా భారీ డిమాండ్ ఉండటంతో పరిశ్రమకు కొత్త జవసత్వాలు చేకూరనున్నాయి.మెరుగైన కూలి – ఆశాజనకమైన ఈ నూతన ఉత్పత్తుల ద్వారా కార్మికులకు ఆర్థిక భరోసా లభిస్తోంది. ఒక పవర్లూమ్ వర్కర్ ఒక మీటరుకు రూ. 3.50 చొప్పున కూలి పొందుతున్నారు. ఒక వర్కర్ ఎనిమిది సాంచాలపై రోజుకు సగటున 240 మీటర్ల వస్త్రాన్ని ఉత్పత్తి చేస్తే, రోజుకు రూ. 840 వరకు సంపాదించుకోవచ్చు. దీనివల్ల వారం రోజులకు రూ.5,880 మరియు నెలకు సగటున రూ.20,000 నుండి రూ.24,000 వరకు గౌరవ ప్రదమైన ఆదాయం లభిస్తుందని తయారీదారులు వెల్లడించారు. అలాగే, ఆసాములకు మీటరుకు రూ. 7 చొప్పున గిట్టుబాటు అవుతోంది.గణేష్ నగర్‌కు చెందిన వస్త్ర ఉత్పత్తిదారుడు ఎనగంటి రాజలింగము ఈ నూతన మార్గంలో అడుగులు వేసి విజయవంతంగా 'పెద్దపన్న పాప్లిన్' ఉత్పత్తిని ప్రారంభించారు. ఇప్పటికే దాదాపు 100 సాంచాలపై ఈ వస్త్రం ఉత్పత్తి అవుతోంది. ఈ వినూత్న ప్రయత్నాన్ని ప్రముఖ నేత వేముల మార్కండేయులు స్వయంగా సందర్శించి, రాజలింగమును అభినందించారు.పాప్లిన్ రకం వస్త్రానికి అన్ని ప్రాంతాలలో



నిరంతరం డిమాండ్ ఉంటుంది. కేవలం స్థానిక మార్కెట్‌కే పరిమితం కాకుండా, సిరిసిల్ల వస్త్రాన్ని గ్లోబల్ మార్కెట్‌కు పరిచయం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. చేతినిండా పని, గౌరవప్రదమైన వేతనంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మళ్ళీ పూర్వవైభవం దిశగా పయనిస్తుందని పరిశ్రమ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## అంబులెన్స్‌లోనే పురుడు పోసిన 108 సిబ్బంది

**– తల్లి బిడ్డలు క్షేమం.**

**ఏటూరునాగారం, ఐటిడిఏ (ములుగు) మార్చి 14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

అర్ధరాత్రి పురిటి నొప్పులతో తల్లడిల్లుతున్న గర్భిణీ స్త్రీ,నిమిషాల్లో చేరుకొని సుఖ ప్రసవం చేసిన ఘనత 108 సిబ్బందికి దక్కింది. వివరాల్లోకి వెలితే ములుగు జిల్లా,కన్నాయిగూడెం మండలం, బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి నవ్య 25 సంవత్సరాలు భర్త అరుణ్ కుమార్ గర్భిణీ స్త్రీకి నవ మాసాలు పడి రెండవ కానుపు పురిటి నొప్పులు వస్తుండడంతో 108 అంబులెన్స్ కి కుటుంబ సభ్యుల సహాయంతో సమాచారం అందించారు, కాల్ సెంటర్ ద్వారా సమాచారం అందుకున్న అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గర్భిణీ స్త్రీ ని పరీక్షించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం ఈటూరునాగారం ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో పురిటి నొప్పులు అధికం అవడంతో గమనించిన అంబులెన్స్ టెక్నీషియన్ శివలింగంప్రసాద్ రక్తస్రావం ఉమ్మనీరు విడుదల అవ్వడాన్ని గమనించి ఎంతో చాకచక్యంగా వ్యవహరించి ఆ గర్భిణీ స్త్రీకి సుఖ ప్రసాదం చేయగా ఆరోగ్యవంతమైన పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం నవజాత శిశువుకు కావలసిన ప్రథమ చికిత్స ఈఎంఆర్ఐ జీవీకే హెడ్ కార్యాలయం నుండి ఈఆర్సిపి డాక్టర్ మనీష్ సూచన సలహాలతో అందించిన ప్రియ హాస్పిటల్ కేర్ తల్లి రక్తస్రావం అవడం ఆగేవిధంగా కావలసిన సూదులు మందులు గ్లూకోస్



బాటిల్ ఎక్కించి మెరుగైన వైద్య సేవలు కోసం ఏటూరు నాగారం ఏరియా హాస్పిటల్ లో జరిగిన విషయాన్ని వైద్యురాలికి వివరించి ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. అర్ధరాత్రి పుట్టినప్పులతో బాధపడుతున్న తమ బిడ్డ బాధను చూసి తలడిల్లుతున్న తల్లిదండ్రుల మొహాల్లో బిడ్డ క్షేమంగా సుఖ ప్రసాదం చేసి పండంటి ఆరోగ్యవంతమైన ఆడబిడ్డను తమకు అందించిన ఈఎంఆర్ఐ అంబులెన్స్ సిబ్బందికి గర్భిణి కుటుంబ సభ్యులు ఆనందంతోకృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనలో 108 ఏటూరునాగారం అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి ఇస్లావత్ శివలింగం ప్రసాద్ పైలట్ కోలకోటి గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు ఉన్నారు.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశలల్లో జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

**– మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి వినతి పత్రం అందజేత బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్**

**మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 14:(తెలంగాణ పత్రిక):–**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 సంవత్సరం ఆగస్టులో అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని అసెంబ్లీలో ప్రకటించారు ఉద్యోగ నోటిఫికేషన్ కోసం నిరుద్యోగులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని. మార్చి 16నుంచి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగుల పక్షాన ఉద్యోగ నోటిఫికేషన్ గురించి అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ ఈరోజు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బంటు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేసిన యువత ఉద్యోగ నోటిఫికేషన్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి యొక్క సమయాన్ని డబ్బును వృధా చేసుకుంటున్నారు అన్నారు. కావున మార్చి 16వ తేదిన సోమవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల ప్రకటన గురించి మాట్లాడాలని నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో గళం విప్పాలి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. ఆ మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని కోరుతున్నాం. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ పక్షాన ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అసెంబ్లీలో ఉద్యోగాల ప్రస్తావన గురించి మాట్లాడతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం



జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలగాని వెంకటేష్ గౌడ్, లవన్ కుమార్, రవి గౌడ్, రాపోలు రాంబాబు, నాగార్జున్, సందీప్, స్వప్న, గాయత్రి, అనూష, అను పల్లవి, శ్వేత, దీప, లక్ష్మి మేఘన, నాగరాజు, మౌన్యనాయక్, రాము, రాజశేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే -ఎమ్మెల్సీ

**మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 14:(తెలంగాణ పత్రిక):–**

మిర్యాలగూడ మండలం కేశవపురం, రామోజీ తండా మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గ, త్రిపురారం మండలం హర్జా తండాలోని లబ్ధిదారుల నూతన ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ఇళ్లను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేద ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రజా ప్రభుత్వం పై చూపిస్తున్న ఆదరణ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడుగా నేను ఎంతో గర్వపడుతున్నానని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన దగ్గర నుంచి నేటి వరకు సన్నబియ్యం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, లాంటి అనేక పథకాలు పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంలో ప్రజాపాలన అందిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్సీ మరియు ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతవత్ శంకర్ నాయక్, శాసనసభ్యులు బత్తుల



లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మాకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ, మండల నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో మండల వ్యాప్తంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం

**– ఊర్కొండపేటలో రూ. 20 లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ**

**– బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**



**ఊర్కొండ మార్చి 14 (తెలంగాణ పత్రిక)**

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలో ప్రజల సౌకర్యార్థం రానున్న రోజుల్లో మండల వ్యాప్తంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణ నిధుల నుండి మంజూరైన నూతన సీసీ రోడ్డు పనులకు బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఘనంగా భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ అరుణమ్మ గ్రామాల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని కొనియాడారు. అందులో భాగంగానే ఊర్కొండపేట గ్రామంలోని ప్రజల రవాణా సౌకర్యార్థం 20 లక్షల రూపాయల ఎంపీ నిధులను కేటాయించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు, వార్డు సభ్యులు రామాంజనేయులు, బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్, నాయకులు అమరచింతల శ్రీనివాసులు, లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, ఇతర కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## హోటళ్లలో సబ్సిడీ సిలిండర్ల వినియోగం 13 సిలిండర్లు స్వాధీనం



**ఇల్లంతకుంట, మార్చి 14 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పలు హోటళ్లలో ప్రభుత్వ సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తున్నారనే సమాచారంతో అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ రజిత ఆధ్వర్యంలో తనిఖీ చేయగా కొన్ని చోట్ల గృహ వినియోగానికి ఇచ్చే సబ్సిడీ సిలిండర్లు ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. దీంతో మొత్తం 13 సబ్సిడీ సిలిండర్లను స్వాధీనం చేసుకుని సంబంధిత హోటల్ నిర్వాహకులకు మెమోలు జారీ చేశారు. వాణిజ్య అవసరాలకు తప్పనిసరిగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లనే వినియోగించాలని, గృహ వినియోగానికి ఇచ్చే సబ్సిడీ సిలిండర్లను హోటళ్లలో ఉపయోగించకూడదని అధికారులు హెచ్చరించారు.ఈ తనిఖీలలో సివిల్ సప్లై డిప్యూటీ ఎమ్మార్వో రజిత, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సమయానికి జీతాలు అందక ఇబ్బంది పడుతున్న అత్యవసర 108 సిబ్బంది




**ఏటూరునాగారం, మార్చి 14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా సమాచారం అందించిన వెంటనే ప్రజలకు సేవలు అందించే 108 అంబులెన్స్ సిబ్బందికి సరైన సమయానికి జీతాలు చెల్లించకపోవడం వలన తీరా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతినెల జీతం ఆలస్యంగా రావడం వలన కుటుంబ పోషణ, పిల్లల చదువులు అలాగే ఇతర ఆర్థిక బాధ్యతల నిర్వహణ కష్టంగా మారింది. పలువురు 108 సిబ్బంది తెలంగాణ పత్రిక న్యూస్ తో మాట్లాడుతూ... ప్రజలకు అత్యవసర సేవలు అందించే 108 సిబ్బంది రాత్రింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను ఒక్క ఫోన్ కాల్ ద్వారా అందుబాటులో ఉండి సేవలు అందించే తమకు వేతనాలు సమయానికి ఇవ్వడం అత్యంత అవసరం. ప్రపంచాన్ని అత్తలా కుదలం చేసిన కరుణ మహం వారి విజృంభిస్తున్న సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కోవిడ్ రోగులకు సేవలు అందించడంలో ఫ్రంట్ లైన్ వర్కర్స్ గా పేరు పొందారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు గుర్తించి 108 సిబ్బందికి సమయానికి ప్రతి నెల మొదటి వారంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీరామనవమి ఏర్పాట్లకు సి ఎస్ ఆర్ సంస్థల సహకారం అవసరం.

**- జిల్లా కలెక్టర్ అంకిత్**




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 14

భద్రాచలంలో ఈ నెల 27న నిర్వహించనున్న శ్రీరామ నవమి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఎస్ ఆర్) సంస్థల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. శనివారం ఐ డి ఓ సి కార్యాలయంలో వివిధ సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీసీ, నావా లిమిటెడ్, కేటీపీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సింగరేణి, టీజీ గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు గతంలో అందించిన సహకారం, ఈ సంవత్సరం అందించనున్న సహాయంపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాచలంలో జరిగే శ్రీరామ నవమి వేడుకలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు, అన్నదానం, వసతి, పారిశుధ్యం వంటి అవసరమైన సౌకర్యాలు మెరుగ్గా కల్పించేందుకు సి ఎస్ ఆర్ సంస్థలు తమవంతు సహకారం అందించాలని కోరారు.భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈఓతో సంప్రదించి అవసరమైన ఏర్పాట్ల వివరాలను సేకరించాలని ముఖ్యప్రణాళిక అధికారి (సీపీఓ) సంజీవరావును ఆదేశించారు. ఆ అవసరాల మేరకు సి ఎస్ ఆర్ సంస్థల సహకారాన్ని సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, వివిధ సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ మార్చి 16న చలో కలెక్టరేట్ ఐఎఫ్‌టీయూ



తెలంగాణ పత్రిక మార్చి14 (కొత్తగూడెం ఆర్సి ):

కార్మికుల మెడకు ఉరితాళ్లుగా మారిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ యన్. సంజీవ్ పిలుపునిచ్చారు. రైటర్ బస్తీలో శనివారం చలో కలెక్టరేట్ ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడం వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఇప్పటివరకు కార్మికులు సాధించుకున్న హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికే తక్కువ వేతనాలతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొత్త లేబర్ కోడ్‌ల వల్ల వారి జీవన ప్రమాణాలు మరింత దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా అసంఘటిత రంగంలో అమలు చేస్తున్న కొత్త చట్టాలు కార్మికుడిని నేరస్తుడిగా చూపించే విధంగా ఉన్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ ఏరియా కమిటీ నాయకులు నాగలక్ష్మి, కరుణ, కృష్ణ, నరసింహ, సంధ్య, రామకృష్ణ, భగవాన్, శ్రీనివాస్, పద్మ, హుస్సేన్, బి. రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

ముధోల్: 14 మార్చ్ (తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్‌లో శనివారం పదో పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని నాలుగు పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 8:30 గంటలకి విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకొని నోటీసు బోర్డు పై ఉన్న హాల్ టికెట్లు నెంబర్లను చూసు కొని తర్వాత గదులను తెలుసుకున్నారు. నాలుగు పరీక్ష కేంద్రాల్లో 723 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు మండల విద్యాధికారి గోపిడి రమణ రెడ్డి తెలిపారు. మొదటి రోజు తెలుగు భాష పరీక్ష కావడంతో ముధోల్ తహసిల్దార్ శ్రీలత ఆశ్రమ, జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలను ఒత్తిడికి గురికాకుండా రాయాలన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం కోసం ఏఎన్ఎం లు, తాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు పోలీసులు చేపట్టారు.

## 16న సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు కల్లుగీత కార్మిక సంఘం నిరాహార దీక్ష

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 14:(తెలంగాణ పత్రిక):-




ఈనెల 16వ తేదీన కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేయనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాములు తెలిపారు. శనివారం నాడు స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు దినదిన గండం నూరేళ్ల ఆయుష్షుగా జీవితాన్ని కొనసాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి తాము అనేక పర్యాయాలు తమ బాధల గురించి తెలిపినప్పటికీ పట్టించుకోవడంలేదని అన్నారు.రాష్ట్ర బడ్జెట్లో కల్లుగీత కార్పొరేషన్కు 5000 కోట్లు కేటాయించాలని అదేవిధంగా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను 4000 పెన్షన్ ను 10 లక్షల ఎక్స్ గ్రేషియా పెంచాలని వారి డిమాండ్ చేశారు. భర్త చనిపోతే భార్యకు వెంటనే పెన్షన్ వర్తింపజేయాలని నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను నెలకొల్పాలని వారు కోరారు. జిల్లాలో పెండింగులో ఉన్న ఎక్స్ గ్రేషియా ను విడుదల చేయాలని ఈ సమస్యల సాధన కోసం తాము ఈనెల 16వ తేదీన స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే నిరాహార దీక్షకు గీత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు. వీరితోపాటు సంఘం మిర్యాలగూడ మండల కార్యదర్శి చనగాని లక్ష్మయ్య, అధ్యక్షులు బోడ వెంకన్న, వేములపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు కొమ్మ గాని శీను, అయితే గాని పాపయ్య, దామరచర్ల మండలం అధ్యక్ష కార్యదర్శులు బెల్లంకొండ దుర్గయ్య, గొల్లపల్లి ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభలలో అమరజీవి ఓంకార్ పాత్ర అనే అంశం పై జరిగే సభను జయప్రదం చేయండి

**- ఎం సి పి ఐ (యు) పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):




మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం:- 2025 మే 12 నుండి 2026 మే 12 వరకు జరుగు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు ఎం సి పి ఐ (యు) పార్టీ వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవం సందర్భంగా, మార్చి 17 తేదీన హైదరాబాద్ రవీంద్రభారతి లో జరిగే సభను విజయవంతం చేయాలని, దానికి సంబంధించిన వాల్ పోస్టర్ లను, గోడపత్రికలను శనివారం రోజున మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో పార్టీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎం సిపిఐ (యు) పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ.. కామ్రేడ్ ఓంకార్ జీవించియున్నప్పుడు తన సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా 25 సంవత్సరాలు చట్ట సభలలో, ఎమ్మెల్యే పదవికి వన్నె తెచ్చే విధంగా ప్రజల సమస్యలపై గళం విప్పి అసెంబ్లీ టైగర్ గా పేరు తెచ్చుకున్న మహా గొప్ప నాయకుడని, అతని శతజయంతి వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాదులో చట్టసభలలో ఓంకార్ పాత్ర అనే అంశంపై సభ జరుగుతుందని, ఈ సభకు ముఖ్య అతిథులుగా మద్దికాయల అశోక్, ఎం సిపిఐ (యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ధనసరి అనసూయ సీతక్క, జూపల్లి కృష్ణారావు, మాజీ స్పీకర్లు కేఆర్. సురేష్ రెడ్డి, మధుసూదనాచారి, సిపిఐ జాతీయ నాయకులు కే. నారాయణ, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యుడు బివి. రాఘవులు, సిపిఐ (ఎంఎల్) మాసు లైన్ మాజీ శాసనసభ్యుడు గుమ్మడి నరసయ్య , అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క, మాజీ పార్లమెంటు సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్, తదితర వామపక్ష కమ్యూనిస్టు నాయకులు పాల్గొంటున్నారని తెలియజేశారు. కామ్రేడ్ ఓంకార్ నర్సంపేట ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ ఒక నర్సంపేట నియోజకవర్గ సమస్యలే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు, కర్షకుల, పేద ప్రజల, నిరుద్యోగుల సమస్యల పై చట్టసభలలో బయట ప్రజా ఆందోళన చేసి, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరింపజేశారని, నేడు రెండు తెలుగు రాష్ట్రాలలో అధికార, ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు ప్రజాసమస్యలను గాలికి వదిలేసి, వ్యక్తిగత విషయాలపై పోట్లాడుకోవడం, ఘర్షణలు పడడం, వ్యక్తిగతంగా దూషించుకోవడం తప్పా? ప్రజల సమస్యలపై చర్చించిన దాఖలాలు మచ్చుకైన కనబడడం లేదని, కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తన పార్టీ నుంచి ఒక్కడు గెలిసిన రాష్ట్ర వ్యాప్త ప్రజా సమస్యలపై పాలకవర్గాలను నిలదీసి ప్రశ్నించేవాడని, అందుకే నేటి తరానికి ఓంకార్ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బంధాల వీరస్వామి, నాయకులు కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నవమహిళా సాధికార కేంద్రంలో యోగ్యత పత్రాల బహుకరణ

**- చెక్కుల పంపిణీ కార్యక్రమం.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి,14




నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రం నందు బ్యూటీషన్, టైలరింగ్, ఆఫీస్ ఆటోమేషన్ కంప్యూటర్ ఎంబ్రాయిడరీ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు యోగ్యత పత్రాల ప్రధాన బహుకరణ. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా డాక్టర్. ఎన్. కిషోర్ రెడ్డి, చైర్మెన్, స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ, పోచంపల్లి యాదాద్రి జిల్లా నుంచి విచ్చేసారు. ఈ సందర్బంగా బ్యూటిషన్ కోర్సులో శిక్షణ తీసుకున్న ఆర్. నందిని మాట్లాడుతూ మహిళా సాధికార కేంద్రం తమ లాంటి వారికి ఎందరికో ఉచిత శిక్షణ అందిస్తూ ఉపాధి అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. అతిధుల చేతులమీదుగా బ్యూటీషన్, టైలరింగ్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, ఆఫీస్ ఆటోమేషన్ యోగ్యత పత్రాలు దుస్తుల తయారీ,, తాటాకుల బుట్టల తయారీ ద్వారా 1,07,641/- వచ్చిన నగదు చెక్కులను పంపిణి చేయడం జరిగింది. అతిధిగా విచ్చేసిన డాక్టర్. ఎన్. కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఏదగడానికి‘ నవ‘ చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం ఎమ్. శ్రీనివాసరావు, మహిళా సాధికార కేంద్ర ప్రతినిధి మాట్లాడుతూ ఈ మహిళా సాధికార కేంద్రంలో ఇప్పటివరకు 4600 మందికి పైగా వివిధ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్నారని, అలాగే 75% మంది మహిళలు సొంతగా ఇంటిలో టైలరింగ్, బ్యూటీషన్ పనులు చేసుకుంటున్నారని మరికొంత మంది సొంత వ్యాపారాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ వెంకటేశ్వర్లు రిటైర్డ్ హెడ్ మాస్టర్, ఏ. శ్రీనివాస్ రెడ్డి, డి. జి. ఎమ్ (హెచ్ ఆర్ &ఏ ), ఆముద, టి. అరుణ, బి. అరుణ, కవిత.దివ్య, శిరీష,రాజేశ్వరావు. రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని మంత్రి వాకిటి శ్రీహరికి ఆహ్వానం

**- మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని కలిసి ఆహ్వానించిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో, అర్చకుల బృందం**

**- మంత్రి దంపతులను మంత్రోచ్చారణలతో ఆశీర్వదించిన ఆలయ అర్చకులు**

**- బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానపత్రికను మంత్రి వాకిటి శ్రీహరికి అందజేసిన ఆలయ ఈవో**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 14



రాబోయే మార్చి 27న జరిగే శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడలశాఖ మంత్రి వాకిటి శ్రీహరిని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో,ఆలయ అర్చకుల బృందం ఆహ్వానించింది. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రోచ్చారణలతో మంత్రి వాకిటి శ్రీహరి దంపతులను ఆశీర్వదించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం దేశవ్యాప్తంగా ఉన్న భక్తులకు అత్యంత ప్రాధాన్యత కలిగిన ఆధ్యాత్మిక వేడుక అని ఆలయ అధికారులు తెలిపారు. ఆహ్వానాన్ని స్వీకరించిన మంత్రి వాకిటి శ్రీహరి భద్రాచలం శ్రీరాముని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. మంత్రిని ఆహ్వానించిన వారిలో భద్రాచలం ఆలయం ఈవో దామోదర్, ఆలయ ఉప ప్రధానార్చకులు శ్రీనివాస రామానుజం, రామాయణం పారాయణుడు అంతర్వేదికృష్ణమాచార్య, ఏ ఈ ఓభవానీ రామకృష్ణలు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 14

జిల్లాలో నిర్వహిస్తున్న పదవ తరగతి వార్షిక పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. శనివారం పాల్వంచ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత బాలికల అభ్యుదయ పాఠశాల పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించబడుతున్నాయా అనే అంశాలను పరిశీలించి, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, ఫర్నిచర్ తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలలో విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత బాలికల అభ్యుదయ పాఠశాలలో మొత్తం 210 మంది విద్యార్థులకు గాను 209 మంది హాజరుకాగా, ఒకరు గైహాజరయ్యారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 135 మంది విద్యార్థులకు గాను 131 మంది హాజరుకాగా, నలుగురు గైహాజరయ్యారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 12,740 మంది విద్యార్థులు నమోదు కాగా, వారిలో 12,701 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 39 మంది విద్యార్థులు గైహాజరయ్యారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 12,720 మందికి గాను 12,687 మంది హాజరుకాగా, 33 మంది గైహాజరయ్యారు. అలాగే ప్రైవేట్ అభ్యర్థుల్లో 20 మందికి గాను 14 మంది హాజరుకాగా, 6 మంది గైహాజరయ్యారు. జిల్లాలో మొత్తం హాజరు శాతం 99.74 శాతంగా నమోదైంది. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 (బి) అమలులో ఉందని, అనుమతి లేని వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పరీక్షలు సజావుగా నిర్వహించాలని తెలిపారు. ఈ తనిఖీలు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో 99 రోజుల ప్రజా ప్రణాళిక: విద్యాసంస్థల తనిఖీ

తెలంగాణ పత్రిక 14 మార్చ్ .

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి వెంకటాపురం మండలంలో అధికారులు పలు విద్యాసంస్థల ను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యా వాతావరణం, నిర్వహణపై ఆరా తీసి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండల ప్రత్యేక అధికారి సల్మాన్ రాజ్ వెంకటాపురంలోని టీజీఎంఆర్ జూనియర్ కళాశాలను సందర్శించి కళాశాలలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలు, హాజరు నమోదులు, ఇతర పరిపాలనా రికార్డులపై సమీక్ష నిర్వహించారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థుల కు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కళాశాల సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. అలాగే వెంకటాపురం మండలం చిరుతపల్లి1లోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని వెంకటాపురం తహసీల్దార్ వేణుగోపాల్ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థినులకు అందిస్తున్న భోజన వసతులు, తాగునీటి సౌకర్యం, నివాస ఏర్పాట్లు మరియు ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. వసతి గృహం నిర్వహణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వేణుగోపాల్ పదో తరగతి చదువుతున్న విద్యార్థినులతో మాట్లాడి వారి చదువు పరిస్థితులు, ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో




చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. అవసరమైన సౌకర్యాల విషయంలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థినులకు తెలిపారు. ఈ తనిఖీల ద్వారా విద్యాసంస్థల్లో నిర్వహణ మెరుగుపడి విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీల గుణాలు భగవంతుడి విభూతులే

– లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి, మార్చి 14,(తెలంగాణ పత్రికజిల్లాప్రతి నిధి)

నారీణాంకీర్తి, శ్రీ, వాక్కు, స్మృతి, మేధా, ధృతి, క్షమ. స్త్రీలలో కనిపించే ఈ ఏడు గుణాలు నా విభూతులే!' అంటున్నాడు భగవానుడు. దీనిని బట్టి ఈ ఏడు లక్షణాలు పురుషులలో కన్నా స్త్రీల లోనే ఎక్కువగా శోభిస్తాయని కావచ్చు. లేదా ఈ ఏడు లక్ష ణాలు స్త్రీలలోనే ఎక్కువగా కనిపిస్తాయని కావచ్చు. ఇవి స్త్రీలకు సహజ గుణాలు కూ డా.'స్త్రీ' సృష్టిలో అంద మైన దేవుడి వరం. స్త్రీ అంటేనే ప్రేమ, అనురాగం. తన జీవిత కాలంలో నిర్వహించే ప్రతి పా త్రను ఎంతో చక్కగా నిర్వర్తిస్తుంది. నాలుగు గోడల ఇంటిని స్వర్గం చేస్తుంది. ఏ పని లోనై నా రాణించ గలిగే ధైర్యం, సత్తా ఉన్నది స్త్రీకి మాత్రమే అని చాటిచెబుతుంది స్త్రీ. అద్భుత మూర్తి స్త్రీ. స్త్రీశక్తిని, స్త్రీల గుణగణాలను పొగుడు తూ, ప్రతి వస్తువులోను ఒక్కొక్క విభూతిని చెప్పి, "స్త్రీలలో మాత్రం ఏడు విభూతులుగా నేనున్నాను" అని భగవంతుడు అనటంలో స్త్రీల యొక్క విశిష్ఠతను చాటుతుంది.ఏమి టా ఏడు విభూతులు అంటే కీర్తిసత్కర్మలు, దానధర్మాలు, పూజాపునస్కారాలు, యజ్ఞ యాగాదులు మొదలైన కర్మల ద్వారా, త్యాగ భావన ద్వారా కీర్తిని సంపాదించటం, భర్తకు అనుకూలంగా కుటుంబ నిర్వ హణ గావించటం ఇవి స్త్రీ సహజగుణాలు. శ్రీ అంటే సంపద. అంతేకాదు సంపద తోబాటు శరీర సౌందర్యాన్ని కాపాడు కుంటూ అందంగా అలంకరించుకోవటం కూడా స్త్రీ యొక్క సహజ గుణమే. శ్రీ అంటే లక్ష్మి. వాక్కు అంటే సర స్వతి. విద్య, బుద్ధి, జ్ఞానంసం పాదించటం, చల్లగా, తియ్యగా, మధురంగా మాట్లాడటం కూడా భగవంతుని విభూ తియే. స్మృతిజరిగిపోయిన విషయాలను గుర్తుపెట్టుకొనే జ్ఞాపకశక్తి, జ్ఞానాన్ని మరచి పోకుండా ఉండటం. సంద ర్భానికి తగినట్లు జరిగిన విష యాలను గుర్తు తెచ్చుకోవటం స్మృతి. ఇదీ భగవంతుని విభూతియే.మేధా ధారణా శక్తి. విన్న విషయాలను బుద్ధిలో నిలుపుకొనే శక్తి. జ్ఞాన విషయాలు, తత్త్వవిచారణ చేయటానికి కావలసిన మే ధాశక్తి స్త్రీలలో అధికం.ఇది కూడా భగవంతుని విభూ తియే. ధృతిధర్మకార్యాలలో, దైవకార్యాలలో ధైర్యంతో, పట్టుదలతో పాల్గొనటం, మోక్ష సిద్ధికొరకు పట్టుదల. ఇంద్రియ, మనస్సులను నిగ్రహించగల బలం. ఇది కూడా



స్త్రీలలో అధికమే. క్షమాఅత్తమామలను ఆద రించటంలోను, భర్తకు అనుకూలంగా నడుచుకోవ టంలోను, పిల్లల పోషణ లోను, బావలు, మరుదులు, తోటికోడళ్ళు మొదలైనవారితో నేర్పుతో వ్యవహరిం చటంలోను ఎంతో ఓర్పు ఉండాలి. ఇ ది కూడా స్త్రీ సహజగుణమే. ఇవన్నీ స్త్రీలలో ఉంటే వాటిని భగవంతుని విభూతులుగా చూడాలి.విశేషార్థంనార అంటే భగవత్ సంబంధమైన.అని. భగవత్ కార్యాలలో, లేదాభగ వత్ సంబంధమైన జ్ఞానంలో జీవించేవారు పురుషులైనా, స్త్రీలైనా పైన చెప్పిన సద్గు ణాలు వారిలో ప్రకాశిస్తే అవి భగవత్‌విభూతులే. ఆధునికత పేరుతో అక్రమ సంబంధాలతో ,ఇతర చెడు అలవాట్లుతో స్త్రీ విలువను దిగ్గజార్చుచున్న సంఘటనలు ఎన్నో వెలుగు చూస్తున్నాయి.స్త్రీ శక్తి వంత మైనది.

## 99 రోజుల ప్రణాళిక కార్యాచరణ ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు



చేగుంట మార్చి (14 తెలంగాణ పత్రిక)

99 రోజుల ప్రణాళిక లో నేడు అనగా 9 రోజు ప్రణాళిక లో భాగంగా 14.03.2026 రోజున చేయవలసిన కార్యాచరణలో మండలం లోని అన్ని గ్రామాలలో నర్సరీ సంసిద్ధత కార్యకలాపాలు విధి కుక్కల సర్వే నిర్వహించి మరియు వ్యాక్సినేషన్ మరియు జనన నియంత్రణ చర్యలు ఇతర పారిశుద్ధ్య అవగాహన కార్యక్రమమును స్వయం సహాయక సంఘాల మహిళలు నిర్వహించి తడి చెత్త మరియు పొడి చెత్త గురించి వివరించనైనది. గ్రామ పంచాయతి కార్యాచరణలో ఈ రోజు అన్ని గ్రామాలలో నర్సరీ సంసిద్ధత కార్యకలాపాలు విధి కుక్కల సర్వే నిర్వహించి మరియు వ్యాక్సినేషన్ మరియు జనన నియంత్రణ చర్యలు తెలపడం జరిగినది.ఇట్టి కార్యక్రమం లో అన్ని గ్రామాలలో సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులు,వార్డు సభ్యులు, మరియు లు, ప్రజా ప్రతినిధులు ,మహిళా సంఘాల మహిళలు మరియు ఎంపీ ఓ ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## సిసి డ్రైనేజీ పనిని పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి



చేగుంట మార్చి 14 (తెలంగాణ పత్రిక)

చేగుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ సంద్రు స్రవంతి సతీష్ మరియు వార్డు సభ్యులతో కలిసి సిసి రోడ్లు మరియు డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజకవర్గం చెరుకు శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో వడ్ల నవీన్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అన్నం ఆంజనేయులు ఎండి మోసంబిల్ ఉప్ప సర్పంచ్ చౌదర్ శ్రీనివాస.మహేష్ ఉప సర్పంచ్ బొల్ల ప్రశాంత్ చేగుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ మరియు ఉపసర్పంచ్ రఫీ వార్డు సభ్యులతో కలిసి సిసి రోడ్లు మరియు డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన మన ప్రియతమ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారులి.. ఈ సందర్భంగా చేగుంట ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎఎంసి డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ విషయంలో అపోహలు నమ్మవద్దు




చేగుంట మార్చి 14 (తెలంగాణ పత్రిక )

చేగుంట మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా చేగుంట మండలం లో గృహ అవసర గ్యాస్ కు ఎటువంటి కొరత లేదు మరియు మున్ముందు అవసరములకు కావలసిన గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని మరియు ఇట్టి విషయములో ఎవరును భయభ్రాంతులకు గురికాకూడదని మరియు సోషల్ మీడియాలో వస్తున్నటువంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని తెలియ చేశారు, చేగుంట మండల్ తహసిల్దార్ శివప్రసాద్ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి ఆర్ ఐ జయచంద్ర రెడ్డి గ్యాస్ గోదాం తనిఖీ మరియు ఉడిపి హోటల్ మరియు సమ్మర్ ప్రీత్ షేర్ ఈ పంజాబ్ ఫ్యామిలీ దాబా ను తనిఖీ చేయడం జరిగింది.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



వెల్దుర్తి మండల ప్రతినిధి, మార్చ్ 14 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9:35 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రంలోకి తీసుకెళ్లకుండా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు మండలంలోని రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు పరీక్షా కేంద్రాల వద్ద ఇలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలియజేశారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో సినీ షూటింగ్



ఊర్కొండ మార్చి 14 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊరుకొండపేటలో ప్రసిద్ధి గాంచిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం రోజు సినీ షూటింగ్ నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఈ షూటింగ్ ఆకర్షణ గా మారింది. ఊర్కొండపేటకు చెందిన యువకులు, గ్రామ స్థాయి నటులు మట్టిలో మాణిక్యాల్లా తమ ప్రతిభను తెరలో ప్రజలను ఆకర్షించాడిని ఈ షూటింగ్ నిర్వహించారని ప్రొడ్యూసర్స్ ఓర్సు శివ కుమార్, గుండెమోని హరీష్ అన్నారు. తాము చేసే ఈ ప్రయత్నం వీక్షకుల గుండెల్లో చోటు సంపాదించుకోవడానికి అని అన్నారు, తమ ప్రతిభను ప్రజలు కొద్ది రోజుల్లోనే తెరపై చూడొచ్చని వారు వెల్లడించారు. ఈ పాటకు డైరెక్టర్ గా రామ్స్ పెద్దూరి, తాళ్ళ శ్రీకాంత్.కాన్సెప్ట్ మరియు లిరిక్స్ తాళ్ళ శ్రీకాంత్,నటులు బి.శ్రీధర్,శ్రీజ పాత మరియు, డిఓపి మహేష్ ఎంజే గా ఉన్నారు. ఈ సందర్భంగా వీరు చేసే సినీ షూటింగ్ ప్రయత్నం పెద్ద ఎత్తున సఫలం కావాలని, వారు మరింత ఎత్తుకు ఎదగాలని మండల నాయకులు ప్రజలు తదితరులు కోరారు.

## ముస్మి గ్రామపంచాయతీలో నిఘా నేత్రాలు ఏర్పాటు





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ మార్చి 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని ముస్మి గ్రామపంచాయతీ గ్రామంలో శాంతి భద్రతలను కాపాడేందుకు, దొంగత నాలు, నేరాలను, ఘోరాలను అరికట్టేందుకు, ముస్మీ గ్రామ సర్పంచ్ బానోత్ దేవేందర్ సహకారంతో రెండు నిఘా నేత్రాలను ఏర్పాటు చేశారు. ఎస్సై రాజు కుమార్ మాట్లాడుతూ.. మన ఇల్లు, మన ఊరు సురక్షితంగా ఉండాలంటే టెక్నాలజీ తోడుండాలి. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో ఇలాంటి నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకోవాలని, నేర రహిత సమాజం కోసం అందరూ సహకరించాలని, నిఘా నీడలో భద్రంగా ఉందాం!" సీసీ కెమెరా మీకు, మీ ఊరికి రక్షణ కవచం లాంటిదని, దీన్ని దృష్టిలో పెట్టుకొని కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో, సర్పంచ్ లు అందరూ, సమాలోచనలు చేసుకొని తక్షణమే నిఘానేత్రాలను ఏర్పాటు చేసుకోవాలని, కొత్తగూడ మండల పోలీస్ స్టేషన్ సబ్ - ఇన్ స్పెక్టర్ రాజ్ కుమార్ కోరారు.

# ఫీజుల కోసం పోరు దీక్ష నేడే ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో దీక్ష

- కాంట్రాక్టర్లకు 70 వేల కోట్లు ఇచ్చి,ఫీజుల కోసం ఏడు వేల కోట్లు ఇవ్వరా ?
- నీల నాగరాజు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

కామారెడ్డి ,మార్చ్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో అధ్యక్షులు నీల నాగరాజు మాట్లాడుతూ రెండు సంవత్సరాల ప్రభుత్వ నిధుల విడుదల పై శ్వేత పత్రం విడుదల చేయాలి. ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగారిస్తే ప్రభుత్వ పీఠాలు కదిలిస్థాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల పరిపాలనలో ఎవరెవరికి ఎంత నిధులు ఖర్చు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని,ఈ బడ్జెట్ లో ఫీజులకు పదివేల కోట్లు కేటాయించాలని డిమాండ్ తో ఈనెల 15వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ఫీజు పోరు దీక్ష చేపడుతున్నామని అన్నారు. అధికారంలోకి రాగానే ఫీజులకు బకాయిలను విడుదల చేస్తామని, బీసీ విద్యార్థుల పూర్తి ఫీజులను చెల్లిస్తామని, ఐదు లక్షల రూపాయలతో ప్రతి విద్యార్థికి విద్యార్థి భరోసా కార్డులను అందజేస్తామని నమ్మ బలికిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన నేటి వరకు అమలు చేయకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని రాష్ట్రమంతా విద్యార్థులంతా ఉద్యమిస్తుంటే,రాష్ట్ర ప్రభుత్వం ఖజానా ఖాళీ ఉందని అబద్ధపు మాటలు చెబుతుందన్నారు,ఏడు వేల కోట్లు ఫీజుల బకాయిలు ఇవ్వలేని ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా బడా కాంట్రాక్టర్లకు 70 వేల కోట్ల రూపాయలను ఎలా ఇచ్చిందని ఆయన ప్రశ్నించారు. గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో 3 లక్షల కోట్ల అప్పు చేశారని, తెలంగాణలోని ప్రతి మనిషికి 1,76 వేల రూపాయలు అప్పు రుద్దారని,అప్పు బడుగుల పై రుద్ది, సంపద మాత్రం బడా కాంట్రాక్టర్లకు పంచుతున్నారని ఆయన మండిపడ్డారు. ఫీజులు ఇవ్వలేని ప్రభుత్వం ఇంకొక వైపు 5 వేల కోట్ల తో గాంధీ విగ్రహం పెడుతున్నారని, 22 లక్షల పేద విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఒకవైపు విద్యార్థి లోకమంతా డిమాండ్ చేస్తూ ఉంటే, కాలేజీ అమ్మాయిలకు ఈ స్కూటి లను ఇస్తామని, కళాశాల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం పెడతామని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం చాలా దారుణం అన్నారు. విద్యార్థులకు కావాల్సింది స్కూటీలు ఎంగిలి మెతుకులు కాదని,ఆత్మగౌరవంతో చదువుకోవడానికి ఫీజుల రియంబర్స్మెంట్ లు కావాలని ఆయన డిమాండ్ చేశారు. ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వలన ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని,నాడు కాసోజు శ్రీకాంతాచారి నుండి మొదలుకొని సిరిపురం యాదయ్య వరకు విద్యార్థి అమరులు బలిదానం చేస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని,వచ్చిన తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను హరిగోస పెడుతుందని,మళ్లీ విద్యార్థుల చావులకు కారణం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఫీజుల బకాయిలు విడుదల చేయాలని,వచ్చే రాష్ట్ర బడ్జెట్ లో పదివేల కోట్లు ఫీజుల రియంబర్స్మెంట్ నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మార్చ్ ఈనెల 15వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ఫీజు పోరు దీక్షలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి విగ్నేష్, రాజ్ కుమార్, మనిరాజ్, సుమన్, గణేష్, శివ, నిఖిల్, సందీప్, వరుణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం





- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 14,(తెలంగాణ పత్రిక)

రెవెన్యూ ఉద్యోగులకు క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని శ్రీ ఉషోదయ పాఠశాల మైదానంలో ఆదిలాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులకు పని ఒత్తిడి అధికంగా ఉంటుందని, ఒక్కొక్కసారి నిర్ణీత పని వేళలను మించి పని చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ తరుణంలో రెవెన్యూ ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడంతో పని ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. కార్యాలయాలలో పని ఒత్తిడి దృష్ట్యా శారీరక శ్రమ లేకుండా పని చేయడంతో 40 సంవత్సరాల వయసుకే దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, ఉద్యోగులకు శారీరక శ్రమ తప్పనిసరిగా ఉండాలని, నిత్యజీవితంలో వ్యాయామం ఒక భాగంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఇల్లంతకుంట, మార్చి 14 తెలంగాణ పత్రిక



పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం పెద్దలింగాపూర్ గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం వల్లంపట్ల, జవహర్‌పేట గ్రామాల్లో నూతన అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మారుమూల గ్రామాలకు కూడా ఈ శిబిరాలను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదల వైద్యాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు అవసరమైన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుతోందన్నారు. అలాగే ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులతో పాటు వైద్యేతర సిబ్బందిని కూడా నియమిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంలో వైద్య శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు, మండల వైద్యాధికారి డాక్టర్ జీవన, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పెద్దలింగాపూర్ గ్రామ సర్పంచ్ జి. వసంత-నర్సయ్య, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, రాజేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, పసుల వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించారు

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 14,(తెలంగాణ పత్రిక)



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ లో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. శుభ్రత పనులు, చెత్త సేకరణ విధానం, కాలువల పరిశుభ్రత తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని, చెత్త సేకరణ, పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్, త్రాగునీటి సరఫరా, ఇతర అన్ని అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో 55 వ డివిజన్ కార్పొరేటర్ గాండ్ల సత్యమ్మ, కమిషనర్ అన్వేష్, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

**- పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి**
**- నిరాహార దీక్షలో ఓసి నేతలు కిషన్ రెడ్డి, రాజన్నల విజ్ఞప్తి**

తెలంగాణ పత్రిక , మార్చి 14 జగిత్యాల జిల్లా ప్రతినిధి




రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు విడుతల రైతు భరోసా నిధులను వెంటనే ఖాతాల్లో జమ చేయాలనీ ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్న లు కోరారు. అన్నదాతలకు అండగా రైతుల సమస్యలు తీర్చాలని ఓసి నేత ముచ్చ సమ్మిరెడ్డి నిరాహార దీక్ష హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఓసి జేఏసీ, రైతు ప్రజా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టగా జగిత్యాల నుండి మహంకాళి రాజన్న, ఎన్నం కిషన్ రెడ్డి, ఓసీ జేఏసీ నాయకులు కట్కూరి చంద్రమౌళి, సూర శ్రీనివాస్‌లు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఓసి నాయకులు కిషన్ రెడ్డి, రాజన్నలు మాట్లాడుతూ ఓసిల్లోని పేదల కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేయాలనీ, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు జారిలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులు ఆపై మొత్తాన్ని చెల్లించినప్పటికి మిగతా 2 లక్షలు పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలనీ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. సన్న, దొడ్డు రకాల వరికీ ఐదు వందల బోనస్ ఇవ్వాలన్నారు. రైతే రాజు అని చెప్పుకోవడమే కానీ పాలకులు రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. పొలాడి రామారావు పిలుపిచ్చిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలోపే రైతు భరోసా, రుణమాఫీ చేయాలనీ కిషన్ రెడ్డి, రాజన్నలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యాప్‌ల్లో కాదు షాపుల్లో ఎరువులు అందించాలన్నారు. ఏప్రిల్ 28 న కరీంనగర్‌లో లక్షమంది రైతులతో నిర్వహించే రైతు మహా గర్జన సమరబేరి సభను విజయవంతం చేయాలనీ కిషన్ రెడ్డి, రాజన్నలు పిలుపునిచ్చారు. రైతులు ఎదుర్కొంటున్నా సమస్యలను ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు చొరవ తీసుకుని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వారు కోరారు. నిరాహార దీక్షలో ఓసి జేఏసీ, రైతు ప్రజాసంఘాల వేదిక జాతీయ అధ్యక్షులు పొలాడి రామారావు, ఓసి జేఏసీ రాష్ట్ర నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, కంకణాల సరోజన, పెండ్యాల రాంరెడ్డి, స్వామిరెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పోరెడ్డి శంతన్ రెడ్డి, సంధి తిరుపతి రెడ్డిలు పాల్గొన్నారు.

# విద్యార్థినీలు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## రాష్ట టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి






తెలంగాణ పత్రిక సూర్యాపేట మార్చి14

విద్యార్థినిలు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇమాంపేట కేజీ విబి పాఠశాలలో విద్యార్థినిలు కోతులతో ఇబ్బంది పడుతున్నారని గ్రీల్స్ నిర్మించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిల భద్రతను దృష్టిలో పెట్టుకొని స్ప్రెడ్ ఇంటర్నేషనల్ సంస్థ చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి సహకారంతో లక్ష ఇరవై వేల వ్యాయంతో మంకీ ప్రొటెక్షన్ గ్రీల్స్ నిర్మించడం అభినందనీయమని అన్నారు. కస్తూర్బా గాంధీ మైనార్టీ బాలికల విద్యాలయం దత్తత తీసుకున్న దగ్గర నుండి ఇప్పటివరకు అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని అన్నారు. కలెక్టరు పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు ఇవ్వడం జరిగిందని వాటిని విద్యార్థినిలకు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో విద్య, వైద్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. విద్యార్థినిలు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వల్దస్ దేవేందర్,ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ గౌడ్, జి సి డి ఓ పూలన్ దేవి, స్కూల్ ప్రిన్సిపాల్ డి నారాయణమ్మ, ఉపాధ్యాయులు సోనా బేగం, షాహినా బేగం, కాంచన, రాధిక, దేవి, దుర్గ భవాని, జ్యోతి, నిర్మల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కొండరెడ్డి గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ

అశ్వారావుపేట ఆర్ సి, మార్చి 14, తెలంగాణ పత్రిక.



అశ్వారావుపేట నియోజకవర్గ, మండలంలోని పాతరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నివసిస్తున్న కొండరెడ్డి గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధికారులు, మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని అర్హులైన గిరిజన కుటుంబాలకు ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం మరియు వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పేదలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారి జీవన స్థితి మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీనిలో భాగంగా ప్రజలకు ఉపయోగపడే ప్రతి సమస్య నైనా స్థానిక శాసనసభ్యులు తీసుకు వెళ్ళటానికి ముందు ఉంటానని సర్పంచ్ వాపోయారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గిరిజన కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యుద్ధ ప్రభావం గ్యాస్ దళారుల దందా

**- నియోజకవర్గ పరిధిలో సిలిండర్ ధర 1500-2000 మధ్య తరగతి కుటుంబాల పై భారం**

అశ్వరావుపేట ఆర్ సి , మార్చి 14, తెలంగాణ పత్రిక.



ప్రపంచ దేశాలలో చమురు, గ్యాస్ ఉత్పత్తి చేసే దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోంది.ఈ పరిస్థితులు భారతదేశం సహా తెలంగాణ రాష్ట్రంపై కూడా ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా వంట గ్యాస్‌పై ఆధారపడే మధ్యతరగతి మరియు పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలంలో గ్యాస్ సిలిండర్ల కొరతతో పాటు దళారుల అక్రమ దందా పెరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వ ధరలకు లభించాల్సిన గ్యాస్ సిలిండర్‌ను కొంతమంది దళారులు బ్లాక్ మార్కెట్‌లో 1500 నుండి 2000 వరకు విక్రయిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదని ప్రకటించినప్పటికీ, వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని మహిళలు చెబుతున్నారు. గ్యాస్ సిలిండర్ కోసం రోజులు పాటు ఎదురు చూడాల్సి వస్తోందని, కొందరు మహిళలు గ్యాస్ ఏజెన్సీల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. స్థానికుల ప్రకారం, గృహ వినియోగానికి ఇవ్వాల్సిన గ్యాస్‌ను కొంతమంది సరఫరా దళారులు హోటళ్లు, వ్యాపార సంస్థలకు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంగా సామాన్య ప్రజలకు గ్యాస్ అందుబాటులో లేకుండా పోతుందని వారు అంటున్నారు. దేశ వ్యాప్తంగా ఏ సంక్షోభం వచ్చినా దళారులే లాభపడుతున్నారని, సరఫరాలో ఉన్న గ్యాస్ ఎక్కడికి వెళ్తోంది అనే అంశం పై అధికారులు విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్యాస్ సరఫరా వ్యవస్థపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ లేకపోతే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 14,(తెలంగాణ పత్రిక)

ఆర్.బి.హెచ్.వి. పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. ఏప్రిల్ 16వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ 1,2 పరీక్ష ఉదయం 9.30గం॥ల నుండి మధ్యాహ్నం 12.50గం॥ల వరకు,ఫిజికల్ సైన్స్,బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి 11 గం॥ల వరకు, ఎస్.ఎస్.సి. ఒకేషనల్ కోర్స్ (థియరీ) పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు, మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.30 గం॥ల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుష్ప గుచ్చాన్ని అందజేసి పరీక్షల్లో విజయం సాధించాలి




ముధోల్: 14మార్చ్(తెలంగాణ పత్రిక)

విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని అష్ట సర్పంచ్ రావుల లావణ్య - శ్రీనివాస్ పుష్ప పుచ్చన్ని అందజేసి పరీక్షల్లో విజయం సాధించాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు ఏ లాంటి భయం, ఆందోళన లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయాలన్నారు. విద్యార్థి దశలో పదో తరగతి పరీక్షలు ఓ మెట్టని మంచి ప్రతిభను కనబరచాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు సర్పంచ్ అరటి పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమణారెడ్డి, సూపర్డెంట్ గీత, డిపార్ట్మెంట్ అధికారి చంద్రశేఖర చారి, ఇన్విజిలేటర్లు మల్లారెడ్డి, రవి, ఉప సర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలు వ్యాపార సంస్థల పై విజిలెన్స్ అధికారులు దాడులు



తెలంగాణ పత్రిక బోధన మండలం మార్చి 14..

బోధన పట్టణంలోని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిర్వహించిన దాడుల్లో గురు అవసరాల కోసం కేటాయించిన డొమెస్టిక్స్ క్యాష్ సిలిండర్లను వ్యాపారానికి ఉపయోగిస్తున్నారని దాడుల్లో భాగంగా దీపక్ స్వీట్ హోమ్ లో. 15. సిలిండర్లు మరియు చాందిని ధాబాలో 3. సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు దీపక్ స్వీట్హోమ్ యజమాని మహావీర్ మరియు చాందిని దాబా యజమాని పై కేసు నమోదు చేసినట్లు. డొమెస్టిక్ సిలిండర్లు తప్పనిసరిగా అందరికి దొరుకుతాయని ఇందులో ఎటువంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని అధికారులు మహేష్ పవన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు మానుకోవాలి

**- సర్పంచ్ బూర దేవేంద్ర రాజేందర్**

ఆత్మకూర్: మార్చి 14, (తెలంగాణ పత్రిక):



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు వస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యం అని తిరుమలగిరి గ్రామ సర్పంచ్ బూర దేవేంద్ర రాజేందర్ తెలిపారు. శనివారం గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు ఇందిరమ్మ లబ్ధిదారులు సర్పంచ్ దంపతులు తమ వద్ద ఎలాంటి డబ్బులు తీసుకోలేదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని, దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నిధులు జమ చేస్తోందని చెప్పారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిచేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పరకాల సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనతోనే ప్రాంతీయ అభివృద్ధి సాధ్యం నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 14:(తెలంగాణ పత్రిక):–

ఈరోజు మిర్యాలగూడ మండలం ఆలగడప శివారులో నూతనంగా ప్రారంభించబడిన వెలిచేటి రామకృష్ణ రైస్ మిల్లును బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మిల్లు లోని అత్యాధునిక యంత్రాలను పరిశీలించి, యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అనంతరం సిద్ధార్థ మాట్లాడుతూ ఈ క్రింది ముఖ్యాంశాలను ప్రస్తావించారు పారిశ్రామి కాభివృద్ధి వెలిచేటి రామకృష్ణ వంటి యువ పారిశ్రామికవేత్తలు ఇలాంటి భారీ రైస్ మిల్లులను స్థాపించడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు మేలు అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ రైస్ మిల్లు ద్వారా స్థానిక రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర లభించడమే కాకుండా, త్వరితగతిన మిల్లింగ్ ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారం పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, పారిశ్రామిక వేత్తలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలిచేటి రామకృష్ణ, తుమ్మల ఫణి కుమార్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు మిల్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 14,(తెలంగాణ పత్రిక)

జిల్లా కేంద్రంలోని 11వ డివిజన్‌లో గల శ్రీ శ్రీదేవి భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి ఆలయం నాలుగో వార్షికోత్సవ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు. 11 వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో ఆలయ పూజారి, స్థానిక మహిళలు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం సురేఖ మాట్లాడుతు మంచిర్యాల నియోజక వర్గం ప్రజలు ఎల్లవేళలా చల్లగా ఉండాలని, వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మన నియోజవర్గం పై ఉండాలన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో నాలుగో వార్షికోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ సుధ మల్ల హరికృష్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకుపోతామని తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమ నిర్వాహకులు శివరామకృష్ణ, రమ్య విక్రం రావు, సునీత తోపాటు ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపల్లి అశోక్, విజయబాబురావు, చిత్తారి తిరుపతి, ప్రమోద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆకుల రాజన్న, జక్కని రవి, చిరంజీవి, శ్రీపతి బాబురావు, కొమురయ్య, సంతోష్ రామ్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## తొలిరోజు పది పరీక్ష ప్రశాంతం



పాపన్నపేట, ప్రతినిధి మార్చి 14:(తెలంగాణ పత్రిక)

తొలి రోజు పదో తరగతి వార్షిక పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పాపన్నపేట మండల వ్యాప్తంగా ఆరు కేంద్రాల్లో జరిగిన తెలుగు పరీక్షకు 550 మంది విద్యార్థులు రాగా శతశాతం హాజరు నమోదైంది. ఉదయం 8.30 గంటల నుండే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష రాసే విద్యార్థుల హాల్ టికెట్ లను,సంబంధిత పత్రాలను ఉపాధ్యాయులు తనిఖీ చేశారు. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,సిబ్బంది గట్టి బందోబస్తు చేపట్టారు.

# అశ్వారావుపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృత పర్యటన

– ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ సీసీ రోడ్లకు శంకుస్థాపనలు అభివృద్ధి పనుల సమీక్ష

అశ్వారావుపేట ఆర్ సి , మార్చి 14, తెలంగాణ పత్రిక.



అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం అశ్వారావుపేట మండలంలోని పలు గ్రామపంచాయతీ లలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా రెడ్డిగూడెం గ్రామ పంచాయతీలో నివసిస్తున్న కొండరెడ్డి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆసుపాక, కన్నాయి గూడెం పంచాయతీల పరిధిలోని చెన్నాపురం గ్రామంలో ఇటీవల పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమా ల్లో పాల్గొని లబ్ధిదారులను అభినందిం చారు. పేద ప్రజలకు సురక్షితమైన గృహ వసతి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నారాయణ పురం, కోయరంగాపురం, గుమ్మడవల్లి, బచ్చువారిగూడెం, తిరుమల కుంట, మామిళ్లవారి గూడెం, ఊట్లపల్లి గ్రామ పంచాయతీలలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నిర్మించబోయే సీసీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. కన్నాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను కూడా ఆయన పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక వినాయక పురం గ్రామంలోని చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ పరిసరాల్లో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మండల అధికారులతో మండల అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి జాతరను విజయ వంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా జరుగుతున్న పలు శుభకార్యాల్లో కూడా ఎమ్మెల్యే పాల్గొని ప్రజలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఎమ్మార్వో రామకృష్ణ, ఎంపీడీవో అప్పారావు, ఎంపీఓ రామకొండారెడ్డి, హౌసింగ్ ఏఈ మాధవన్, పంచాయతీరాజ్ ఏఈ అస్మిత, విద్యుత్ శాఖ ఏడి వెంకటరత్నం, పలుశాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జెండాగల్లి హనుమాన్ దేవాలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన ఆలయ కమిటీ మరియు దాతలు





– చాలా మహిమకలిగిన పురాతన హనుమాన్ దేవాలయం.
– దాతల సహకారంతో పలు కార్యక్రమాలు కొనసాగింపు.
– దాతలు ముందుకు రావాలని కమిటీ విజ్ఞప్తి.
– ఉగాదికి ముస్తాబైతున్న హనుమాన్ దేవాలయం.

భిక్కనూరు మార్చి 14 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండల కేంద్రంలోని జండాగల్లీలో వెలసిన పురాతన హనుమాన్ దేవాలయం సరికొత్త శోభను సంతరించుకోనుంది. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ఆలయ కమిటీ సభ్యులు సంకల్పించారు. గ్రామస్తుల నమ్మకానికి ప్రతీకగా ఉన్న ఈ దేవాలయంలో మౌలిక వసతుల కల్పనతో పాటు పలుఅభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

**అభివృద్ధి పనుల లక్ష్యం..**

ప్రతి ఏటా ఉగాది పర్వదినం సందర్భంగా జండాగల్లీలోని హనుమాన్ దేవాలయ ఆవరణలోనే అత్యంత వైభవంగా పంచాంగ శ్రవణం నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీ.ఈ ఏడాది ఉగాది నాటికి ప్రధాన పనులను పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కమిటీ నిర్ణయించింది.

**ప్రధానంగా చేపట్టనున్న పనులు**

ఆలయ ప్రాంగణంలో భక్తులకు అవసరమైన వసతుల కల్పన.గర్భాలయం మరియు మండప అభివృద్ధి. ఉగాది వేడుకలకు అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు.

**దాతల సహకారం కోరుతున్న కమిటీ**

దేవాలయ అభివృద్ధి అనేది కేవలం కమిటీ బాధ్యత మాత్రమే కాదని, భక్తులందరూ భాగస్వాములు కావాలని ఆలయ కమిటీ కోరుతోంది. దాతలు తమశక్తి మేరకు విరాళాలు అందించి ఈ పుణ్యకార్యంలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. "మన జండాగల్లీ హనుమాన్ దేవాలయం ఎంతో మహిమగలది. రానున్న ఉగాది నాటికి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తులకు సౌకర్య వంతంగా తీర్చిదిద్దడమే మాలక్ష్యం. గ్రామస్తులు,ప్రవాస భిక్కనూరు వాసులు మరియు దాతలు పెద్ద మనసుతో చందాలు అందించి సహకరించాలి." ఆలయ అభివృద్ధి కమిటీ కోరింది. ఈ ఉగాది పండుగను భక్తులు సరికొత్త వాతావరణంలో జరుపుకోవాలని, గ్రామంలోని ఆధ్యాత్మిక పరిమళం మరింత వెల్లివిరియాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# మొదటి రోజు ప్రశాంతంగా పదో తరగతి పరీక్ష

– జిల్లా విద్యాశాఖ అధికారి విజయ అన్నారు.

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 14 మార్చి



హవేలీ ఘన్పూర్ మండలం మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలపై జిల్లా విద్యాశాఖ అధికారి విజయ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. రెగ్యులర్ 11,239 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 11,220 మంది విద్యార్థులు మాత్రమే హాజరు అయ్యారని 19 మంది విద్యార్థులు గై హాజరు. అయ్యారని తెలిపారు.99.83% గా నమోదు అయిందన్నారు. అలాగే గతంలో పదవ తరగతిలో సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థులు 14 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 09 మంది మాత్రమే హాజరయ్యారని 05 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.64.28 % గా నమోదయింధని అన్నారు. జిల్లాలో 03 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 20 పరీక్షా కేంద్రాలను సందర్శించారని ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. విద్యార్థులు ఒక పరీక్షకు మరొక పరీక్షకు మధ్య ఉన్నటువంటి రోజులలో పాఠశాలకు విధిగా హాజరై తదుపరి పరీక్షకు సిద్ధం కావాలని, ఉపాధ్యాయుల సలహాలు పర్యవేక్షణలో ఉత్తమ మార్కుల సాధనకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ తెలిపారు.

## కామారెడ్డి పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

– కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ నికోరిన ఎమ్మెల్యే

కామారెడ్డి ,మార్చ్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణం చుట్టూ ఔటర్ రింగు రోడ్డు నిర్మాణం 500 కోట్లతో, (సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్టియర్ ఫండ్) కింద 50 కోట్ల నిధులు కేటాయించాలని కేంద్ర రోడ్డు రవాణా , రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ ని కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం దేశ రాజధాని ఢిల్లీలో మంత్రినివాసంలో కలిసి కామారెడ్డి కామారెడ్డి పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినపత్రము అందజేశారు.ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేయటం జరిగింది. గతంలో 550 కోట్ల రూపాయల వ్యయంతో 54 కిలోమీటర్ల పొడవు తో కామారెడ్డి చుట్టు ఔటర్ రింగు రోడ్డు విషయమై గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కలసి స్థల పరిశీలన మరియు వ్యయం ప్రణాళికలు చేయాలని విజ్ఞప్తి చేసిన విషయాన్ని మళ్ళీ గుర్తు చేస్తూ నియోజకవర్గంలో ఉన్న ప్రధాన రహదారుల పొడిగింపు, అభివృద్ధి గురించి మరియు నూతన రహదారుల ఏర్పాటు గురించి సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్టియర్ ఫండ్ కింద లింగపూర్ నుండి టెక్రియల్ వరకు 50 కోట్ల నిధులు కేటాయించాలని మంత్రి కి విన్నవించినట్టు తెలిపారు. రింగు రోడ్డు పనుల ప్రణాళిక వేగవంతం చేయటానికి అధికారులకు ఆదేశించినట్టు, 50 కోట్ల నిధుల కేటాయింపు విషయమై కూడా సానుకులంగా స్పందించినట్టు తెలిపారు.

# ఇప్పపువ్వు సారాను మార్కెట్లోకి తేవాలి

**– తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మోతి రామ్ నాయక్**

కామారెడ్డి, మార్చి 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఇప్పపువ్వు (మహువా) సారాను మార్కెట్లోకి తీసుకురావాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మోతి రామ్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పపువ్వుతో తయారయ్యే సారా ఆరోగ్యానికి మేలు చేసే ప్రకృతి వైద్యంగా గిరిజనులు వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం రాజ్యాంగం ప్రకారం గిరిజనులు ఆరు లీటర్ల వరకు సారాను కాచుకునే హక్కు కూడా కల్పించబడిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం గుడుంబా పేరుతో అలాంటి సంప్రదాయ సారాను గిరిజనుల నుంచి దూరం చేసి, ప్రభుత్వం చీప్ లిక్కర్లకు ప్రజలను అలవాటు చేసిందని ఆరోపించారు. దీని వల్ల అనేక మంది వివిధ రోగాలతో బాధపడుతూ 40 50 సంవత్సరాలకే మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ఇప్పపువ్వు చెట్లను పెద్ద ఎత్తున నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టి, ఇప్పపువ్వు సారాను గిరిజనులు తయారు చేసుకునేలా చట్టబద్ధంగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ ప్రక్రియ ద్వారా గిరిజనులకు ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంపై ప్రభుత్వం అమలు చేసే వరకు గిరిజన సంఘం తరఫున పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ప్రకాష్, గేమిసింగ్, నాజం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో మహిళ సాధికారితకు అధిక ప్రాధాన్యత మాజీ సర్పంచ్ కర్ణం లింగయ్య

మాడ్గులపల్లి/నల్గొండ/మార్చి 14:(తెలంగాణ పత్రిక):-



సమ సమాజ నిర్మాణంలో మహిళలు పోషిస్తున్న పాత్ర కీలకమని కుటుంబం నుంచి దేశాభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళల సేవలు అమూల్యమని మాడ్గులపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ సీనియర్ న్యాయవాది కాంగ్రెస్ నాయకులు కర్ణం లింగయ్య పేర్కొన్నారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మీడియాతో మాట్లాడుతూ మహిళల సాధికారత లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని విద్య, ఉపాధి, రాజకీయాలు, శాస్త్రసాంకేతిక రంగాలు, క్రీడలు వంటి ప్రతి విభాగంలో మహిళలు ప్రతిభ చాటుతూ దేశ ప్రగతిలో కీలక భాగస్వాములవుతున్నారని తెలిపారు. మహిళల ఆత్మ విశ్వాసం, పట్టుదల, కష్టపడి పనిచేసే తత్వం సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కర్ణం లింగయ్య పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం, మహిళల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. విద్యావంతమైన మహిళ సమాజానికి మార్గదర్శకురాలిగా నిలుస్తుందని, అందుకే బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సాధికారతకు మాత్రమే కాకుండా వారి హక్కులు, అవకాశాలపై సమాజంలో అవగాహన పెంచే సందర్భంగా నిలుస్తుందని కర్ణం లింగయ్య పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగి విజయ శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా, సంతోషంగా, గౌరవంతో జీవించాలని కోరుకుంటూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 14 మార్చి



జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యలు తలెత్తకుండా వినియోగదారులకు నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం కోసం జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచనల మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ కమిటీ ఏర్పాటు చేయబడిందని, ఈ కమిటీలో ఎస్పీ, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రాంతీయ మేనేజర్లు, ఆర్‌టీఓ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖల జిల్లా సంక్షేమ అధికారులు, ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల సంఘ ప్రతినిధి సభ్యులుగా ఉంటారని, జిల్లా పౌర సరఫరాల అధికారి కన్వీనర్‌గా వ్యవహరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం, డిస్ట్రిబ్యూటర్ల గోదాముల్లో నిల్వల స్థితిని రోజువారీగా పరిశీలించడం, నిల్వ కేంద్రాలు మరియు పంపిణీ కేంద్రాల వద్ద భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయడం వంటి చర్యలను కమిటీ పర్యవేక్షణ చేస్తుందని తెలిపారు. అలాగే సిలిండర్ల నిల్వచేయడం, దారి మళ్లింపు, బ్లాక్ మార్కెటింగ్ మరియు గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా ఉపయోగించడం వంటి చర్యలను నివారించడానికి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అవసరమైతే ఎస్సెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.జిల్లాలోవినియోగదారులకు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు నిరంతరంగా అందుబాటులో ఉండేలా కమిటీ తరచుగా సమావేశాలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల స్టైపెండ్‌ను పెంచాలని విద్యార్థుల ధర్నా

**– విద్యార్థులకు అండగా నిలిచిన టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్.**

రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 13 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు స్టైపెండ్ పెంపు కోసం చేపట్టిన దీక్షకు తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ సంఘీ భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశోధన చేస్తున్న విద్యార్థులు ప్రస్తుత పరిస్థితుల్లో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు మరియు పరిశోధనాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు అందిస్తున్న స్టైపెండ్‌ను గణనీయంగా పెంచాలని కోరారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఆర్థిక భారం లేకుండా తమ విద్యను, పరిశోధనను కొనసాగించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణమే నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ తరఫున డిమాండ్ చేశారు.

# హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా జాబ్ ఫెయిర్

**– 20 వేలకు పైగా నిరుద్యోగులు పాల్గొనగా వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు**

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



హైదరాబాద్‌లోని నారాయణగూడ లోని కేశవ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రాంగణంలో నిర్వహించిన మెగా జాబ్ ఫెయిర్ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ జాబ్ ఫెయిర్‌ను నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ మరియు కేశవ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించగా,ఐటీ, ఐటీఈఎస్, ఫార్మా, నర్సింగ్, బ్యాంకింగ్, హాస్పిటాలిటీ, రిటైల్ తదితర విభాగాలకు చెందిన 200కు పైగా సంస్థలు పాల్గొనగా దాదాపుగా 20వేల మంది వరకు నిరుద్యోగ యువత హాజరవ్వగా వేలాది మంది యువత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర యువత నైపుణ్యాలను పెంపొందించు కొని ఇటువంటి జాబ్ ఫెయిర్ల ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలను పొందాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలు మరింతగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కేశవ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులతో పాటు పలువురు నిర్వాహకులు, వివిధ సంస్థల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# తండ్రి అంతక్రియలు దుఃఖంలో పది పరీక్షకు హాజరైన విద్యార్థి ధనుష్



వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 14 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా శివంపేట్ మండలం ఉసిరిక పల్లి గ్రామ శివారు లో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం లో పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు 45 మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన నేపథ్యంలో శనివారం నాడు తన తండ్రి మరణించిన దుఃఖంలోనూ కుమారుడు కుమ్మరి ధనుష్ తన బాధను దిగమింగుకుంటూ తూప్రాన్ బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో పదవ తరగతి పరీక్షకు హాజరయ్యాడు తన తండ్రి కష్టం వృధా కాకూడదని పరీక్ష రాస్తున్నానని విద్యార్థి ధనుష్ విలపించాడు ఈ సంఘటన స్థానికులకు కంటతడి పెట్టించింది.

# మొదటి రోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**– కామారెడ్డి జిల్లావిద్యా శాఖ అధికారి రాజు**



కామారెడ్డి, మార్చి 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

శనివారం మొదలైన పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయని కామారెడ్డి జిల్లావిద్యా శాఖ అధికారి రాజు తెలిపారు. కామారెడ్డి జిల్లా పరిధిలో నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లాలో మొత్తం 13,154మంది విద్యార్థులు పరీక్షలకు కేటాయించబడగా, అందులో 13,117 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని 37మంది విద్యార్థులు గైర్హాజర య్యారని, పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సాఫీగా నిర్వహించబడ్డాయని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు.

# నర్సరీ సందర్శించిన ఎంపిడిఓ, పంచాయతి పాలక వర్గ సభ్యులు



తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 14)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 99 రోజుల పాటు చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నర్సరీల నిర్వహణ, పచ్చదనం పెంపుదలపై ప్రత్యేక దృష్టి సారించి నర్సరీ లో కొత్త మొక్కల పెంపకం, దానికి తగ్గ వనరుల గురించి దమ్మపేట గ్రామ పంచాయతీ నర్సరీను ఎంపిడిఓ రవీందర్ రెడ్డి శనివారం తనిఖీ చేసి, సెక్రెటరీ, పంచాయతి పాలక వర్గ సభ్యులకు సూచనలు చేశారు. వేసవి కాలం నర్సరీలలో మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉందని, మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీళ్లు పట్టించాలని అన్నారు. పూల మొక్కలు గులాబీ, మందార, తంగేడు పండ్ల మొక్కలు చింత, వాకాయ, పనస, మరియు గానుగ,మునగ మొదలగు మొక్కలను పెంచుతున్న నర్సరిలో జామ, సపోట మొక్కలను కూడా పెంచాలని పాలక వర్గ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, సెక్రటరీ బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బత్తుల సాయి, ఫీల్డ్ అసిస్టెంట్ గొల్లపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

# ముగిసిన ఇంటర్ పరీక్షలు.



రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 13 తెలంగాణ పత్రిక.

తెలంగాణ వ్యాప్తంగా జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం రోజున ముగిసాయి. గత ఫిబ్రవరి 25వ తారీఖున ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ముగిసాయి.

## యువకుడికి రక్తదానం చేసిన స్వచ్ఛంద సేవా సంస్థ

– నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పంతం నితిన్‌కు రక్తం అందించిన ప్రవీణ్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 14



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన పంతం నితిన్ (24)అనారోగ్య పరిస్థితుల కారణంగా నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఆయనకు అత్యవసరంగా రక్తం అవసరమని సమాచారం తెలుసుకున్న ప్రవీణ్ స్వచ్ఛంద సేవసంస్థ (పిఎస్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శనివారం రోజున స్వచ్ఛందం సేవా సభ్యులు ముందుకు వచ్చి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈకార్యక్రమంలో కూడెల్లి ప్రవీణ్ కుమార్, అంగూరు శ్రీనివాస్, మోతె శ్రీకాంత్, బండమీది తిరుపతి తదితరులు పాల్గొన్నారు అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న పంతం నితిన్‌కు ఇంకా రక్తం అవసరం ఉన్నందున ఇతర దాతలు కూడా ముందుకు వచ్చి రక్తదానం చేసి సహాయం చేయాలని స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా కోరుతున్నట్లు తెలిపారు.

## ఇంటర్ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ జూర్కి రమేష్

రాజేంద్రనగర్ ప్రతినిధి, మార్చి 13, తెలంగాణ పత్రిక.



తెలంగాణ వ్యాప్తంగా నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో శంషాబాద్ మండలం పిల్లోని గూడ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు జూర్కి రమేష్ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. విద్యార్తులు భయాందోళన కు గురి కాకుండా ధైర్యంతో పరీక్షలకు హాజరై ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని సూచించారు. భయంతో కాకుండా బాధ్యతతో పరీక్షలు రాసి చదువుకున్న పాఠశాలకు కుటుంబ సభ్యులకు, గ్రామానికి మండలానికి మంచి పేరును తీసుకురావాలని సూచించారు.

## జేసీబీ తో రహదారికి అడ్డంగా ఉన్న కంప చెట్లను తొలగించిన పడకల్ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి

– కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

తలకొండ పల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో పడకల్ గ్రామం నుండి తలకొండపల్లి వరకు రహదారి అంతా కూడా ముల్ల కంప చెట్లతో నిండి పోవడంతో గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జెసిబి ద్వారా రహదారికి అడ్డంగా ఉన్న ముల్ల కంప చెట్లన్నీ కూడా తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు వేపుగా పెరగడం తో ప్రయాణికులకు ఇబ్బందిగా మారడం జరిగిందని దాని ద్వారా రోడ్డు ప్రమాదాల ద్వారా గాయపడడం జరుగుతుంది అని స్థానిక ప్రజల సూచన మేరకు పిచ్చి మొలకలు తొలగించడం జరిగిందని గ్రామాభివృద్ధి కొరకు తన వంతు కృషి ఎప్పటికీ ఉంటుందని సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం సర్పంచుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## చిప్పలపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్‌లో సామర్థ్యం పెంపు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 14

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో ఉన్న 132/33 కె.వి సబ్ స్టేషన్ లో ఉన్న 16 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ స్థానంలో 31.5 కెపాసిటీ గల పెద్ద పవర్ ట్రాన్స్ఫార్మర్ను పెడుతున్నట్లు డివిజనల్ ఇంజనీర్ ఎన్ అంజయ్య తెలిపారు. ఈ సామర్థ్యం పెంపుకై చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నామని ఇప్పుడు నెరవేరుతుందని తెలిపారు. ఈ ట్రాన్స్ఫార్మర్ మార్పిడి చేసే పనులు శనివారం సాయంత్రం నుండి మొదలు కొని సోమవారం సాయంత్రం వరకు పూర్తి చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు ఈసందర్భంగా మండలం లోని ముస్తాబాద్, తెల్లుమద్ది, పోతుగల్, గన్నెవానిపల్లి గంభీరావుపేట మండలం లోని లింగన్నపేట, నర్మాల, కొత్తపల్లి, గంభీరావుపేట సబ్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం జరిగితే ఆయా గ్రామాల లోని ప్రజలు,రైతులు,గృహ వినియోగదారులు,వాణిజ్యం, పరిశ్రమలు ఇతర వినియోగ దారులందరూ సహకరించాలని కోరారు

# ఎస్ఎస్‌సి పరీక్షలకు పటిష్ట పోలీస్ బందోబస్తు

– పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు..ఎస్ఎస్‌సి పరీక్షలకు పోలీసుల ప్రత్యేక చర్యలు

– విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి పోలీసుల ప్రత్యేక ఏర్పాట్లు

రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 13 తెలంగాణ పత్రిక.

ఫ్యూచర్ సిటీ కమీషనరేట్ పరిధిలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల కోసం పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు ఐపీఎస్ తెలిపారు. ఈ ఏడాది ఫ్యూచర్ సిటీ పరిధిలో సుమారు 15,764 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని చెప్పారు.పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద శాంతిభద్రతల కోసం పోలీస్ సిబ్బందిని మోహరించనున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ల నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నపత్రాలను తరలించే సమయంలో, అలాగే జవాబు పత్రాలను తిరిగి పంపించే సమయంలో ప్రత్యేక ఎస్కార్ట్ బృందాలు భద్రత కల్పిస్తాయని వెల్లడించారు.పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, టాబ్లెట్లు, స్మార్ట్ వాచ్‌లు, పెన్ డ్రైవ్‌లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురావడం పూర్తిగా నిషేధమని తెలిపారు.పరీక్షా కేంద్రాల పరిసరాల్లో గుంపులుగా చేరకుండా ఉండేందుకు బి.ఎన్.ఎస్ సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా పరీక్షా



కేంద్రాల సమీపంలోని జెరాక్స్ సెంటర్లను పరీక్షల సమయంలో మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పేపర్ లీకేజీ పుకార్లను అరికట్టేందుకు ప్రత్యేక స్క్వాడ్లు, ముఫ్తీ పోలీసులు నిఘా ఉంచుతారని వెల్లడించారు.విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్ల జోన్ల నుంచి ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి ఎక్కడైనా అక్రమాలు లేదా మాల్ ప్రాక్టీస్ జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు, తల్లిదండ్రులు పోలీసు లకు సహకరించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

# ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం

– చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ధన్యవాదాలు తెలిపిన సుంకపాక పద్మ-ప్రవీణ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 14, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం విలాసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా నిర్మించిన ఇంటికి నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,నిరుపేదలకు సొంత ఇల్లు కలను నిజం చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా గ్రామానికి చెందిన సుంకపాక పద్మ ప్రవీణ్ కుటుంబం తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకున్నారు,ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, ఉపసర్పంచ్ పొత్తూరి శైలజరాజు, వార్డ్ సభ్యులు పోలె శేఖర్ ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు,ఈ సందర్భంగా జరిగిన గృహప్రవేశ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం కృషిని కుటుంబ సభ్యులు స్మరించు కుని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు,తమకు సొంత ఇల్లు కలగడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేసిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు, ఈ



కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మిరుదొడ్డి శ్రీనివాస్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

– పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు 163 BNSS (సెక్షన్ 144) అమలు.

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 14, తెలంగాణ పత్రిక

పదవ తరగతి పరీక్షల సందర్భంగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని గీతనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కుసుమరయ్య పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలన్ని జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించి,పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడుతున్న తీరును సమీక్షించి,కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 34 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పరీక్షలు సజావుగా,అవాంఛనీయ ఘటనలు లేకుండా జరగడానికి 163 BNSS (సెక్షన్ 144) అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని,ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడ కుండా చూడలన్నారు. పరీక్షల్లో అక్రమాలకు తావులేకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రాల సమీపంలోని (100 మీటర్ల పరిధిలో) అన్ని ఫోటోకాపీ (జిరాక్స్) మరియు ఇంటర్నెట్ సెంటర్లను పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఈ కేంద్రాలు మూసి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమించి పరీక్షా



కేంద్రాల వద్ద గుమిగూడినా లేదా అనుమతి లేకుండా జిరాక్స్ సెంటర్లు తెరిచినా సంబంధిత వ్యక్తుల పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఎస్పీ వెంట, డిఎస్పీ నాగేంద్రచారి, పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమింపబడిన ఎర్రబెల్లి స్వర్ణ గారిని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా ఆమెకు శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందజేసి హృదయ పూర్వక అభినందనలు తెలియ జేశారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన స్వర్ణ గారు మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సంగీతం శ్రీనివాస్ గారు, స్వర్ణ గారి నియామకం కాంగ్రెస్ పార్టీకి ఎంతో బలం చేకూర్చిందని తెలిపారు. మహిళలకు రాజకీయాల్లో మరింత ప్రాధాన్యత కల్పించడంలో ఆమె నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)14/03/26

ఎంతో వైభవంగా గద్వాల ఎమ్మెల్యే కుమారుడి వివాహ వేడుక ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు మంత్రులు మరియు ఎమ్మెల్యేలు.. సీ.ఎం గారికి, రాష్ట్ర మంత్రివర్యులు గార్లు గద్వాల ఎమ్మెల్యే శాలువా పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈరోజు గద్వాల పట్టణ కేంద్రంలో ఈదమ్మ గుడి వెనకాల గద్వాల ఎమ్మెల్యే బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి వెడ్స్ ఐశ్వర్య రెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి , మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నూతన వధూ వరులను ఆశీర్వదించడం జరిగింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143